AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 171 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, బుధవారం 30-07-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,





ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సమావేశం



హిమాచల్ ప్రదేశ్ ను ముంచెత్తిన వరదలు.. మండి జిల్లాలో బీభత్సం.

## ‘మాజీ సీఎం జగన్‌కు ఎందుకంత భయం?’



- ఏపీ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసిన విషయం తెలిసిందే.
- సతీమణి భారతితో కలిసి వైఎస్ జగన్ అమరావతిలోని రాజ్‌భవన్‌కు చేరుకొని..గవర్నర్ అబ్దుల్ నజీర్ తో సమావేశం అయ్యారు. మిగతా 2లో

సింగపూర్ తో తాము 30 ఏళ్లుగా పనిచేస్తున్నామని వెల్లడి

పలు కార్యక్రమాలతో చంద్రబాబు బిజీ

సింగపూర్ ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న టువాస్ పోర్టు

పోర్ట్ ఆఫ్ సింగపూర్ అథారిటీ రీజనల్ సీఈఓ విన్సెంట్ తో సీఎం చంద్రబాబు భేటీ

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు సింగపూర్ పర్యటన ఏపీ-సింగపూర్ బిజినెస్ ఫోరం సదస్సుకు హాజరయ్యారు.

ప్రపంచంలో ఎలాంటి బెస్ట్ పాలసీలు వస్తున్నా, అవి సింగపూర్ నుంచే వస్తున్నాయని అన్నారు.

సింగపూర్ ప్రభుత్వంతో తాము 30 ఏళ్లుగా పనిచేస్తున్నామని చెప్పారు.

## రాజధాని మాస్టర్ ప్లాన్ ఉచితంగా ఇచ్చేందుకు

# సింగపూర్ ముందుకువచ్చింది

**పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షించాలి**

**ఆ దేశం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న టువాస్ పోర్టును సందర్శించారు**

**పోర్టు ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం పెద్ద పీట**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు సింగపూర్ పర్యటన ఏపీ-సింగపూర్ బిజినెస్ ఫోరం సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రసంగిస్తూ... ప్రపంచంలో మిగతా 2లో



## కూటమి పరిపాలన పట్ల ప్రజల్లో చాలా సంతృప్తి ఉంది



- జనసేన పార్టీ కోసం పని చేసే ప్రతీ కార్యకర్తకు సముచిత స్థానం, గౌరవం ఉంటుందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ నాగబాబు స్పష్టం చేశారు.
- ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా విశాఖపట్నంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాగబాబు కూటమి నాయకులతో, కార్యకర్తలతో సమావేశమయ్యారు. మిగతా 2లో

## యూఎస్‌తో కీలక ట్రేడ్ డీల్.. 15 శాతం సుంకాలకు ఈయూ అంగీకారం

యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డర్ లేయన్, యూఎస్ ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ మధ్య కీలకమైన ట్రేడ్ డీల్ జరిగింది.



యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డర్ లేయన్, యూఎస్ ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ మధ్య కీలకమైన ట్రేడ్ డీల్ జరిగింది. యూరప్ నుంచి వచ్చే దిగుమతులపై మిగతా 2లో

## చైనాలో భారీ వరదలు.. 34 మంది మృతి

చైనా ను భారీ వరదలు ముంచెత్తుతున్నాయి. వీటి కారణంగా బీజింగ్‌లో ఇప్పటివరకు 34 మంది ప్రాణాలు కోల్పోయారు.



చైనా ను భారీ వరదలు ముంచెత్తుతున్నాయి. వీటి కారణంగా బీజింగ్‌లో ఇప్పటివరకు 34 మంది ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 80వేల మంది సురక్షిత మిగతా 2లో

## థాయ్‌లాండ్ - కాంబోడియా యుద్ధం ఆపింది నేనే

థాయ్‌లాండ్ - కాంబోడియా మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగిన సంగతి తెలిసిందే.



థాయ్‌లాండ్ - కాంబోడియా మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగిన సంగతి తెలిసిందే. అయితే ఈ రెండు దేశాల మధ్య యుద్ధాన్ని తానే ఆపానంటూ అమెరికా ప్రెసిడెంట్ మిగతా 2లో

## రక్తం, నీళ్లు కలవవన్నారు.. మరి పాక్‌తో క్రికెట్ ఎలా ఆడతారు?



- లోక్‌సభలో కేంద్రంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన అసదుద్దీన్ ఒవైసీ
- పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడటాన్ని తీవ్రంగా తప్పుబట్టిన ఎంఐఎం చీఫ్
- కాల్పుల విరమణను అమెరికా అధ్యక్షుడు ప్రకటించడంపై మండిపాటు
- చైనా, పాక్‌తో పోలిస్తే మన సైనిక సామర్థ్యంపై ప్రశ్నలు

పాకిస్థాన్‌తో ఒకవైపు ఉద్రిక్తతలు కొనసాగిస్తూనే, మరోవైపు వారితో క్రికెట్ ఎలా ఆడతారని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ కేంద్ర ప్రభుత్వాన్ని మిగతా 2లో

సుప్రీంకోర్టులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఊరట లభించింది.

గోపనపల్లి ప్రైవేట్ భూ వివాదం కేసులో రేవంత్‌కి వ్యతిరేకంగా, ఎన్ పెద్దిరాజు దాఖలు చేసిన ట్రాన్స్‌ఫర్ పిటిషన్‌ను చీఫ్ జస్టిస్ బెంచ్ డిస్మిస్ చేసింది.

అదే సమయంలో.. పిటిషన్‌లో హైకోర్టు సిట్టింగ్ జడ్జిపై పిటిషనర్ అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన విషయాన్ని గమనించిన సీజేఐ ధర్మాసనం తీవ్రంగా పరిగణించింది.

పిటిషన్ రాసిన న్యాయవాది, సంతకం పెట్టిన ఏవోఆర్‌పై చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

గోపన్‌పల్లి గ్రామం సర్వే నంబర్ 127లోని సొసైటీకి సంబంధించిన భూమిని ఆక్రమించడంతో పాటు నిర్మాణాలను జేసీబీతో కూల్చేశారంటూ గచ్చిబౌలి పీఎస్‌లో 2016లో కేసు నమోదైంది

ఈ కేసులో ఏ-1గా కొండల్ రెడ్డి(రేవంత్ సోదరుడు), ఏ-2గా ఈ.లక్ష్మయ్య, ఏ-3గా రేవంత్ రెడ్డిని చేర్చారు.

ఎల్బీ నగర్‌లోని రంగారెడ్డి జిల్లా ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక కోర్టులో విచారణలో ఉన్న ఈ కేసును కొట్టేయాలని రేవంత్ రెడ్డి 2020లో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

## సుప్రీం కోర్టులో


# రేవంత్‌రెడ్డికి ఊరట

**పెద్దిరాజుపై సీజేఐ ఆగ్రహం**



న్యూఢిల్లీ: సుప్రీంకోర్టులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఊరట లభించింది. గోపనపల్లి ప్రైవేట్ భూ వివాదం కేసులో రేవంత్‌కి వ్యతిరేకంగా, ఎన్ పెద్దిరాజు దాఖలు చేసిన ట్రాన్స్‌ఫర్ పిటిషన్‌ను చీఫ్ జస్టిస్ బెంచ్ డిస్మిస్ చేసింది. అదే సమయంలో.. పిటిషన్‌లో హైకోర్టు సిట్టింగ్ జడ్జిపై పిటిషనర్ అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన విషయాన్ని గమనించిన సీజేఐ ధర్మాసనం తీవ్రంగా పరిగణించింది. పిటిషన్ రాసిన న్యాయవాది, సంతకం పెట్టిన ఏవోఆర్‌పై చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. హైకోర్టు జడ్జిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని హెచ్చరిస్తూనే.. పెద్దిరాజు, ఆయన అడ్వకేట్ రితేష్ పాటిల్, ఏవోఆర్‌కు మిగతా 2లో

## ఏ పార్టీ అయినా సంక్షేమ పథకాలను స్వాగతించాల్సిందే



- అధికారంలో ఉన్న ప్రభుత్వం ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఏ పార్టీ అయినా స్వాగతించాల్సిందేనని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి అన్నారు.
- పథకాల విషయంలో విమర్శలు చేసుకుంటూ పోతే అర్హులైన పేద, బడుగు వర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతుందని ఆమె వ్యాఖ్యానించారు.
- మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ మండలంలో కొత్తగా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన రేషన్ కార్డులను బడంగ్‌పేట్‌లోని ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీయూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డితో కలిసి ఆమె పంపిణీ చేశారు.

హైదరాబాద్: అధికారంలో ఉన్న ప్రభుత్వం ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఏ పార్టీ అయినా స్వాగతించాల్సిందేనని మిగతా 2లో

## జెడ్ ప్లస్ భద్రత ఇస్తున్నట్లు కోర్టులో ప్రభుత్వం అబద్ధం చెప్తోంది.

**జగన్ భద్రతపై సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది**

కూటమి ప్రభుత్వంపై వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి ఆర్కే రోజా మరోసారి ఫైర్ అయ్యారు.


అక్రమాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే తమ నాయకులపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆరోపించారు.

11 సీట్లు వచ్చిన వైసీపీని చూస్తే కూటమి నేతలకు భయమెందుకు అని ప్రశ్నించారు.



కూటమి ప్రభుత్వంపై వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి ఆర్కే రోజా మరోసారి ఫైర్ అయ్యారు. ఆమె తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ..అక్రమాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే తమ నాయకులపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆరోపించారు. మిగతా 2లో

## నీళ్లు చంద్రబాబుకు.. నిధులు రాహుల్‌కు



కాంగ్రెస్ పాలనలో అంతటా అవినీతి, అక్రమాలే

20 నెలల్లో విషాహారంతో అనేకమంది విద్యార్థులు మృతి

ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటనలో కేటీఆర్ మండిపాటు

వరంగల్: తెలంగాణలో పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్ర ప్రజలకు నీళ్లు, మిగతా 2లో

## ప్రజల అంగీకారం లేకుండా

# స్మార్ట్‌మీటర్లు బిగించొద్దు

**స్మార్ట్ మీటర్లపై స్పష్టత ఇచ్చిన ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి**

విశాఖలో అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి గొట్టిపాటి

ప్రజామోదం లేకుండా ఏ విషయంలోనూ ముందుకు వెళ్లకూడదన్న మంత్రి గొట్టిపాటి

ప్రజల అంగీకారం లేకుండా ఇళ్లకు స్మార్ట్‌మీటర్లు బిగించొద్దని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ప్రజామోదం లేనిదే ఏ విషయంలోనూ ముందుకు వెళ్లకూడదన్నారు.



విశాఖపట్నం: ప్రజల అంగీకారం లేకుండా ఇళ్లకు స్మార్ట్‌మీటర్లు బిగించొద్దని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ప్రజామోదం లేనిదే ఏ విషయంలోనూ ముందుకు వెళ్లకూడదన్నారు. మిగతా 2లో

అఖండ భూమి

బుధవారం 30-07-2025

## యూఎస్‌తో కీలక ట్రేడ్ డీల్..
## 15 శాతం సుంకాలకు ఈయూ అంగీకారం

15 శాతం సుంకాలు విధించేలా ఈ ఒప్పందం చేసుకున్నారు.ఆగస్టు 1లోగా యూరప్, యూఎస్ మధ్య వాణిజ్య ఒప్పందం జరగకపోతే 30 శాతం సుంకాలు విధిస్తానని ట్రంప్ కొన్నిరోజుల క్రితం హెచ్చరించారు.ఈ క్రమంలోనే తాజాగా దీన్ని 15 శాతానికి తగ్గించుకొని యూరోపియన్ యూనియన్, యూఎస్ మధ్య ఒప్పందం కుదిరింది. అదే సమయంలో ఎయిర్‌క్రాఫ్ట్, ఎయిర్‌క్రాఫ్ట్ విడిభాగాలు, కెమికల్స్, సెమీకండక్టర్ సామగ్రి వంటి కొన్ని వ్యూహాత్మక వస్తువులపై సుంకాలు వేయకూడదని ఇరుదేశాలు అంగీకరించినట్లు ఉర్సులా తెలిపారు. ఈ లిస్టులో మరికొన్ని వస్తువులు జతచేసేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు.అలాగే యూఎస్ నుంచి ఈయూ ఏకంగా 750 బిలియన్ డాలర్ల విలువైన సహజ వాయువు, ఆయిల్, న్యూక్లియర్ ఇంధనం కొనుగోలు చేయనుంది. రష్యా నుంచి ఇంధన కొనుగోళ్లు తగ్గించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని, యూఎస్‌లో అదనంగా 600 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టేందుకు కూడా తాము అంగీకరించినట్లు ఉర్సులా తెలియజేశారు.

## చైనాలో భారీ వరదలు.. 34 మంది మృతి

ప్రాంతాలకు తరలిపోయారు.రాజధాని బీజింగ్‌లో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. మియున్ జిల్లా వరదల కారణంగా తీవ్రంగా దెబ్బతింది. ఇక్కడ 28 మంది, యంకింగ్ జిల్లాలో మరో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. పొరుగునున్న హెబీ ప్రావిన్స్‌లో కొండచరియలు విరిగిపడి నలుగురు మరణించారు. ఈక్రమంలో పలువురి ఆచూకీ గల్లంతయ్యింది. ఇక, బీజింగ్‌లోని 80వేల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వీరిలో మియున్‌కు చెందినవారే 17వేల మంది ఉన్నారు. లువాన్‌పింగ్ కౌంటీలోని గ్రామీణ ప్రాంతంలో కూడా కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో కొంతమంది ప్రజలు అక్కడే చిక్కుకుపోయారు. నదుల్లో వరద నీరు ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో దిగువన ఉండే ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాలని అధికారులు హెచ్చరించారు.పెద్దఎత్తున కురుస్తున్న వర్షాల కారణంగా చెట్లు కూలిపోయాయి. విద్యుత్ స్తంభాలు దెబ్బతినడంతో.. పలు ప్రాంతాలు చీకటిమయమయ్యాయి. హెబీలోని లువాన్‌పింగ్ కౌంటీ సరిహద్దుల్లో పలు కార్లు వరద నీటిలో కొట్టుకుపోయాయి. ఈ భారీ వర్షాలు, వరదలు తీవ్రమైన నష్టాన్ని కలిగించాయని చైనా ప్రధానమంత్రి లి క్వియాంగ్ పేర్కొన్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయన్నారు.

## థాయ్‌లాండ్ - కాంబోడియా యుద్ధం ఆపింది నేనే

డొనాల్డ్ ట్రంప్‌ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేయడం తీవ్ర చర్చకు దారితీసింది.థాయ్‌లాండ్, కాంబోడియా ప్రధానులైన హున్ మానెట్, ఫుమ్తమ్ వీచాయాచైతో తాను స్వయంగా మాట్లాడాను అని, తన జోక్యం వల్లే ఇరు దేశాలు సీజ్‌ఫైర్ ప్రకటించాయని పేర్కొన్నారు. గత భారత్-పాక్, ఇజ్రాయెల్-ఇరాన్ తోపాటు గత ఆరునెలల్లో ఎన్నో యుద్ధాలు ఆపానని, ప్రెసిడెంట్ ఆఫ్ పీస్ అయినందుకు గర్వంగా ఉందని ట్రంప్ పేర్కొన్నారు.కాగా థాయ్‌లాండ్ - కాంబోడియా సరిహద్దుల్లో ప్రీహ్-విహార్ ఆలయం విషయంలో తలెత్తిన వివాదం కారణంగా జూలై 24న ప్రారంభం అయిన సైనిక దాడులు నాలుగు రోజుల పాటు కొనసాగాయి. ఈ దాడుల్లో ఇరు దేశాలలో కనీసం 35 మంది (సైనికులు, సామాన్య పౌరులతో సహా) మరణించగా, 200 మందికి పైగా గాయపడ్డారు. 2,00,000 మందికి పైగా సురక్షిత ప్రాంతాలకు తరలించబడ్డారు. మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం, ASEAN అధ్యక్షుడిగా, సీజ్‌ఫైర్ చర్చలకు మధ్యవర్తిత్వం వహించాలని ప్రతిపాదించింది. దీంతో కాంబోడియా ప్రధాని హున్ మనెట్, థాయ్‌లాండ్ యాక్టింగ్ ప్రధాని ఫుమ్తమ్ వీచయాచై మలేసియాలోని పుత్రజయలో నేడు చర్చలు జరపడానికి అంగీకరించారు. ఈ చర్చలు సఫలం అయ్యి నిబంధనలు లేని తక్షణ సీజ్‌ఫైర్ అమలులోకి వచ్చినట్లు కాంబోడియా, థాయ్‌లాండ్, మలేసియా నాయకులు ఓ ప్రకటన జారీ చేశారు.

## రక్తం, నీళ్లు కలవవన్నారు.. మరి పాక్‌తో క్రికెట్ ఎలా ఆడతారు?

తీవ్రంగా ప్రశ్నించారు. "రక్తం, నీళ్లు కలిసి ప్రవహించవు" అని చెప్పిన ప్రభుత్వం, ఏ ప్రాతిపదికన వారితో క్రికెట్ మ్యాచ్‌లు ఆడేందుకు సిద్ధమవుతోందని ఆయన నిలదీశారు. సోమవారం లోక్‌సభలో 'ఆపరేషన్ సిందూర్'పై జరిగిన చర్చలో ఒవైసీ జోక్యం చేసుకుని, ప్రభుత్వ ద్వంద్వ వైఖరిపై ఘాటు విమర్శలు చేశారు.పాకిస్థాన్ ఆధారిత ఉగ్రవాద స్థావరాలపై భారత సైన్యం జరిపిన దాడులను ప్రశంసిస్తూనే, ప్రభుత్వ వ్యూహాత్మక విధానాల్లోని లోపాలను ఒవైసీ ఎత్తిచూపారు. పాక్‌తో వాణిజ్య సంబంధాలు, సరిహద్దు రాకపోకలు నిలిపివేసినప్పుడు, క్రీడా, సాంస్కృతిక సంబంధాలను కూడా ఎందుకు రద్దు చేయరని ఆయన ప్రశ్నించారు. ఈ ద్వంద్వ వైఖరి, ఉగ్రవాదంపై దేశం తీసుకుంటున్న సీరియస్ వైఖరిని బలహీనపరుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## ఏ పార్టీ అయినా సంక్షేమ పథకాలను స్వాగతించాల్సిందే

మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి అన్నారు. పథకాల విషయంలో విమర్శలు చేసుకుంటూ పోతే అర్హులైన పేద, బడుగు వర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతుందని ఆమె వ్యాఖ్యానించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ మండలంలో కొత్తగా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన రేషన్ కార్డులను బడంగ్‌పేట్‌లోని ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీయూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డితో కలిసి ఆమె పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రేషన్ కార్డులు మంజూరు చేయలేదనడం అవాస్తవమని, ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతూనే ఉన్నదని, బీఆర్ఎస్ ప్రభుత్వం సైతం ఒక్క రంగారెడ్డి జిల్లాలోనే దాదాపు 90వేల కొత్త రేషన్‌కార్డులను మంజూరు చేసిందని గుర్తు చేశారు. ఇక ముందు సైతం రేషన్‌కార్డుల జారీ ప్రక్రియను కొనసాగించాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. గతంలో వైఎస్ సీఎంగా ఉన్నప్పుడు ఉమ్మడి రాష్ట్రంలో అమలైన ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ పథకాలను బీఆర్ఎస్ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ అలాగే కొనసాగించారని సబిత గుర్తు చేశారు.టీయూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా మాట్లాడుతూ గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సదరు రెండు పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని అన్నారు.

## 'మాజీ సీఎం జగన్‌కు ఎందుకంత భయం?'

ఏపీ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసిన విషయం తెలిసిందే. సతీమణి భారతితో కలిసి వైఎస్ జగన్ సోమవారం అమరావతిలోని రాజ్‌భవన్‌కు చేరుకొని..గవర్నర్ అబ్దుల్ నజీర్ తో సమావేశం అయ్యారు. అయితే.. సీఎం చంద్రబాబు రాష్ట్రంలో పెట్టుబడులే లక్ష్యంగా సింగపూర్ పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. ఈ తరుణంలో సీఎం సింగపూర్ పర్యటనలో ఉండగా మాజీ సీఎం జగన్ గవర్నర్‌తో భేటీ కావడం పై రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.ఈ తరుణంలో మాజీ సీఎం వైఎస్ జగన్ గవర్నర్ అబ్దుల్ నజీర్ ను కలవడం పై టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య స్పందించారు. ఈ మేరకు పలు ప్రశ్నలు సంధించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాజీ సీఎం హోదాలో అధికారికంగా గవర్నర్‌ను కలిశారా? లేక వ్యక్తిగతంగానా? అని ప్రశ్నలు గుప్పించారు. ఒక రాజకీయ పార్టీ అధ్యక్షుడిగా గవర్నర్‌ని కలిసి మాట్లాడిన విషయం ప్రజలకు వైఎస్ జగన్ ఎందుకు తెలియజేయడం లేదని ఆయన ప్రశ్నించారు. ఈ క్రమంలో మాజీ సీఎం జగన్ నిజనిజాలు బహిర్గతం చేయడానికి అంత భయం ఎందుకు? అని వర్ల రామయ్య నిలదీశారు.

## ఆ విషయాలపై కార్యకర్తలు స్పందించొద్దు'

జనసేన పార్టీ కోసం పని చేసే ప్రతీ కార్యకర్తకు సముచిత స్థానం, గౌరవం ఉంటుందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ నాగబాబు స్పష్టం చేశారు.ఉత్తరాంధ్ర పర్యటనలో భాగంగా విశాఖపట్నంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాగబాబు కూటమి నాయకులతో, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ.. కూటమిలోని పార్టీ నేతలతో అపార్థాలు తలెత్తితే సమన్వయ కమిటీ చూసుకొంటుంది. కార్యకర్తలు స్పందించవద్దని తెలిపారు. కూటమి పరిపాలన పట్ల ప్రజల్లో చాలా సంతృప్తి ఉందనే సమాచారం రాష్ట్ర నలుమూలల నుంచి అందుతోంది అన్నారు.

## ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సమావేశం

కర్ణాటకలో 'ముఖ్యమంత్రి మార్పు' అంశం చర్చనీయాంశంగా మారింది. తాజాగా, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఎమ్మెల్యేలతో సమావేశమవుతున్నారు. ఈ భేటీకి ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది. అభివృద్ధి పనుల నిమిత్తం ఒక్కో ఎమ్మెల్యేకు రూ. 50 కోట్ల గ్రాంట్ ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇటీవల ప్రకటించారు. ఆ నిధుల కేటాయింపునకు సంబంధించి సిద్ధరామయ్య విధానసౌధలో సమావేశం కానున్నారు.

## హిమాచల్ ప్రదేశ్ ను ముంచెత్తిన వరదలు.. మండి జిల్లాలో బీభత్సం.

హిమాచల్ ప్రదేశ్ లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ రోజు తెల్లవారుజామున మండి జిల్లాలో కుండపోత వర్షం బీభత్సం సృష్టించింది. జిల్లాలోని పలు ప్రాంతాలను వరద ముంచెత్తింది. రోడ్లు ధ్వంసమయ్యాయి, వాహనాలు కొట్టుకుపోయాయి. వరద తగ్గిన తర్వాత బురదలో కూరుకుపోయాయి. వర్ష బీభత్సానికి సంబంధించి స్థానికులు వీడియోలు తీసి సోషల్ మీడియాలో అప్ లోడ్ చేయగా.. అవి వైరల్ గా మారాయి. వరదల కారణంగా జిల్లాలోని పలు రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లోని నివాసాలను వరద ముంచెత్తింది.దీంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. వర్షాలు, వరదల కారణంగా జిల్లాలో ముగ్గురు మరణించారని అధికారులు తెలిపారు. భారీగా ఆస్తి నష్టం వాటిల్లిందని వివరించారు. మండి జిల్లా కేంద్రంలోని జైల్ రోడ్, జోనల్ హాస్పిటల్ రోడ్, సైంజ్ రీజియన్ తదితర ప్రాంతాల్లో వరదల ప్రభావం ఎక్కువగా ఉందని తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్, మండి డిప్యూటీ కమిషనర్ తదితరులు పర్యటించారు. కొనసాగుతున్న సహాయక చర్యలను పర్యవేక్షించారు.

# సుప్రీం కోర్టులో రేవంత్‌రెడ్డికి ఊరట

కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేశారు. తదుపరి విచారణకు పిటిషనర్ పెద్దిరాజు వ్యక్తిగతంగా కోర్టుకు హాజరు కావాలని ఆదేశించారు. అయితే.. పిటిషనర్ తరఫు న్యాయవాది రితీష్ పాటిల్ క్షమాపణ కోరుతూ.. కేసు విత్ డ్రా చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ తరుణంలో కోర్టు ధిక్కరణ కింద ఎందుకు చర్యలు తీసుకోకూడదో తెలియజేయాలంటూ నోటీసులు సీజేఐ గవాయ్ నోటీసులు జారీ చేశారు. ఈ అంశంపై తదుపరి విచారణ ఆగస్టు 11కు వాయిదా వేశారు.

ఏం జరిగిందంటే..

గోపన్‌పల్లి గ్రామం సర్వే నంబర్ 127లోని సొసైటీకి సంబంధించిన భూమిని ఆక్రమించడంతో పాటు నిర్మాణాలను జేసీబీతో కూల్చేశారంటూ గచ్చిబౌలి పీఎస్‌లో 2016లో కేసు నమోదైంది. పెద్దిరాజు ఫిర్యాదు మేరకు.. ఈ కేసులో ఏ-1గా కొండల్ రెడ్డి(రేవంత్ సోదరుడు), ఏ-2గా ఈ.లక్ష్మయ్య, ఏ-3గా రేవంత్ రెడ్డిని చేర్చారు. ఎల్బీ నగర్‌లోని రంగారెడ్డి జిల్లా ఎస్సీ, ఎస్టీ కేసుల ప్రత్యేక కోర్టులో విచారణలో ఉన్న ఈ కేసును కొట్టేయాలని రేవంత్ రెడ్డి 2020లో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై తెలంగాణ హైకోర్టు విచారణ జరిపింది. వాదనలు విన్న జస్టిస్ మౌషమీ భట్టాచార్య ధర్మాసనం.. రేవంత్ రెడ్డి ఘటనా స్థలంలో లేరనే విషయాన్ని ఫిర్యాదుదారు సైతం అంగీకరించారని పేర్కొంది. తాను లేను కాబట్టి తనపై కేసు కొట్టేయాలని అడుగుతున్నారని, మిగతా వారిపై కేసుకొట్టేయాలని అడగటం లేదని వ్యాఖ్యానించింది. రేవంత్‌రెడ్డి ఆదేశాలమేరకే దూషించారనే ఆరోపిస్తున్నా ఆధారాలు లేవని తెలిపింది. ఇదే భూమికి సంబంధించి ఇదే ఆరోపణలతో గచ్చిబౌలి పీఎస్‌లో 2014లో సైతం కేసు నమోదైందని, నిందితులు-సొసైటీకి మధ్య సివిల్ వివాదమని తేలడంతో తప్పుడు కేసుగా మూసేశారని గుర్తుచేసింది. దీనిపై ఫిర్యాదుదారు పెద్దిరాజు మేజిస్ట్రేట్ కోర్టును ఆశ్రయించగా.. కోర్టు దాన్ని కొట్టేసిందని, దానిపై క్రిమినల్ రివిజన్ పెండింగ్‌లో ఉందని పేర్కొంది. ఈ క్రమంలో.. జులై 18వ తేదీన రేవంత్‌రెడ్డిపై నమోదు అయిన కేసును కొట్టేస్తూ తీర్పు ఇచ్చింది.తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. భూవివాదం కేసులో ఎన్ పెద్దిరాజు వేసిన కేసులో.. రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా ఎటువంటి ఆధారాలు లేవంటూ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు క్వాష్ చేసిన విషయం తెలిసిందే. అయితే హైకోర్టు ఆదేశాలపై ఎన్ పెద్దిరాజు సుప్రీంకోర్టులో సవాలు వేశారు. ఈ కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలంటూ సుప్రీంను ఆశ్రయించారు.ఆ పిటిషన్‌లో హైకోర్టు తీర్పునకు సంబంధిన అంశాలతో పాటూ జడ్జి పైన అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం. ఎన్ పెద్దిరాజు వేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ ధర్మాసనం డిస్మిస్ చేసింది. అలాగే ఎన్ పెద్దిరాజుతో పాటు, ఆయన అడ్వకేట్ రితేష్ పాటిల్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు జారీ చేసింది. పిటిషనర్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సీజేఐ బీఆర్ గవాయి.. తదుపరి విచారణకు పిటిషనర్ అండ్ పెద్దిరాజు వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాలని ఆదేశించారు.అయితే ఈ అంశంపై పిటిషనర్ తరఫు న్యాయవాది రితీష్ పాటిల్.. కోర్టు సాక్షిగా క్షమాపణ కోరారు. కేసు విత్‌డ్రా చేసుకునేందుకు అనుమతివ్వాలని కోరారు. కోర్టు ధిక్కరణ కింద ఎందుకు చర్యలు తీసుకోవద్దంటూ సీజేఐ ప్రశ్నించారు. కోర్టు ధిక్కరణ నోటీస్‌పై లిఖిత పూర్వకంగా సమాధానం ఇవ్వాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. సమాధానం ఆమోదయోగ్యంగా ఉంటేనే.. కోర్టు పరిగణలోకి తీసుకుంటుందని సీజేఐ పేర్కొన్నారు. ఈ కేసుపై తదుపరి విచారణను ఆగస్టు 11 కు వాయిదా వేశారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర సచివాలయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో పలు కీలక అంశాలపై చర్చించారు. హైదరాబాద్‌ని కాలుష్యరహితంగా మార్చేందుకు అవసరమైన సంస్కరణలు తీసుకురావాలని అధికారులని ఆదేశించారు. వచ్చే 25 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డిఅండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబులింగ్‌లని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గ నిర్దేశం చేశారు. కోర్ అర్బన్ రీజియన్‌లో కాలుష్య నియంత్రణకు శాశ్వత పరిష్కారం చూపాలని.. ఇందుకు సంబంధించి ఢిల్లీ, బెంగళూరు, చెన్నై లాంటి నగరాల్లో సమస్యలను అధ్యయనం చేయాలని దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రాకుండా పరిష్కార మార్గాలను సిద్ధం చేయాలని సూచించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

# బెస్ట్ పాలసీలన్నీ సింగపూర్ నుంచే వస్తున్నాయి

ఎలాంటి బెస్ట్ పాలసీలు వస్తున్నా, అవి సింగపూర్ నుంచే వస్తున్నాయని అన్నారు. సింగపూర్ ప్రభుత్వంతో తాము 30 ఏళ్లుగా పనిచేస్తున్నామని చెప్పారు. తాను 90వ దశకంలో మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు, హైదరాబాదు ఉప్పల్ లో సింగపూర్ టౌన్ షిప్ ఏర్పాటు చేయాలని కోరానని వెల్లడించారు. ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ లోనూ సింగపూర్ తరహాలో వరల్డ్ క్లాస్ సిటీ నిర్మించాలని దృఢ సంకల్పంతో ఉన్నామని అన్నారు. రాజధాని మాస్టర్ ప్లాన్ ఉచితంగా ఇచ్చేందుకు సింగపూర్ ముందుకువచ్చిందని తెలిపారు. 2014లో ఏపీ మాస్టర్ ప్లాన్ కోసం సింగపూర్ వచ్చానని, గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పులను చక్కదిద్దేందుకే ఇప్పుడు మళ్లీ వచ్చానని చంద్రబాబు స్పష్టం చేశారు. నవంబరు 14, 15 తేదీల్లో ఏపీలో సీఐఐతో కలిసి సదస్సు నిర్వహిస్తున్నామని, ఈ సదస్సుకు సింగపూర్ ప్రతినిధులను కూడా ఆహ్వానిస్తున్నామని చెప్పారు. భారత్ కు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నాయకులు మిక్స్ డ్, సోషలిస్ట్ ఆర్థిక సిద్ధాంతాలను అనుసరించారని వెల్లడించారు. దాంతో భారత్ చాలాకాలం పాటు వెనుకబాటుతనంతో బాధపడిందని, అలాకాకుండా 1947 నుంచే ఆర్థిక విధానాల్లో పోటీపడి ఉంటే భారత్ ఈపాటికి ఉన్నత స్థానంలో ఉండేదని అన్నారు. చివరికి 1991 వచ్చాక గానీ భారత్ ఆర్థిక సంస్కరణ పట్టలేదని తెలిపారు. భారత్ లో ఆర్థిక సంస్కరణలు వచ్చిన 13 ఏళ్లకు చైనా కూడా సంస్కరణలు తీసుకువచ్చిందని చంద్రబాబు సింగపూర్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ దేశం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న టువాస్ పోర్టును సందర్శించారు. ఆసియాలోనే రెండో అతి పెద్ద కంటైనర్ టెర్మినల్ పోర్టుగా టువాస్ పోర్టును సింగపూర్ ప్రభుత్వం నిర్మిస్తోంది. కాగా, ఏపీలో పెద్ద ఎత్తున తీర ప్రాంతం ఉందని.. తీర ప్రాంతం ఆధారంగా పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షించాలని కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. దీంట్లో భాగంగా రాష్ట్రంలో పోర్టుల అభివృద్ధికి. పోర్టు ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. ఈ క్రమంలో సింగపూర్ ప్రభుత్వం నిర్మిస్తున్న అతిపెద్ద టువాస్ పోర్టును సీఎం బృందం సందర్శించి అధ్యయనం చేసింది. టువాస్ పోర్టు సందర్శనలో భాగంగా పోర్ట్ ఆఫ్ సింగపూర్ అథారిటీ రీజనల్ సీఈఓ విన్సెంట్ తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. పోర్టు నిర్మాణం మొదలుకుని పోర్టు నిర్వహణ, కార్యకలాపాలు వంటి అంశాలపై టువాస్ పోర్టు అధికారులతో చంద్రబాబు బృందం చర్చించింది. పోర్టు కార్యకలాపాల నిర్వహణకు ఏఐ లాంటి సాంకేతిక అంశాలను ఏ విధంగా వినియోగిస్తున్నారనే అంశంపై ఆరా తీసిన చంద్రబాబు.. టువాస్ పోర్టులోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సుతో కూడిన ఆటోమేషన్ వ్యవస్థను పరిశీలించారు.అతిపెద్ద కంటైనర్ టెర్మినల్ పోర్టు నిర్మాణానికి ఎంత ఖర్చు అయింది... ఎన్ని విడతల్లో టువాస్ పోర్టు నిర్మాణం చేపడుతున్నారనే అంశాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. మొత్తంగా రూ. 1.70 లక్షల కోట్ల వ్యయంతో టువాస్ పోర్టు నిర్మాణం చేపడుతున్నట్టు పోర్టు అథారిటీ సీఈఓ విన్సెంట్ చెప్పారు. నాలుగు విడతలుగా పోర్టును నిర్మించాలని తమ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని విన్సెంట్ చెప్పారు.ఏపీలో ప్రతి 50 కిలోమీటర్ల తీర ప్రాంతంలో ఓ పోర్టు నిర్మించాలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించుకుంటోంది. పోర్టుల నిర్మాణం మొదలుకుని ఆయా పోర్టుల్లో ఆపరేషన్స్, కార్గో హ్యాండ్లింగ్ తదితర అంశాల్లో ఆటోమేషన్, ఏఐ టెక్నాలజీని వినియోగించాలని ప్రభుత్వం భావిస్తోంది. పోర్టులు, ఎయిర్ పోర్టులు, పారిశ్రామిక కారిడార్లతో ఏపీని లాజిస్టిక్ హబ్ గా తీర్చిదిద్దేందుకు టువాస్ పోర్టు అనుసరిస్తున్న విధానాలు ఎంతవరకు ఉపకరిస్తాయన్న అంశంపై సీఎం చంద్రబాబు, మంత్రుల బృందం అధ్యయనం నిర్వహించింది. పోర్టు ఆధారిత పరిశ్రమలు, కార్యకలాపాలు నిర్వహణ వివరాలను ముఖ్యమంత్రి చంద్రబాబు సింగపూర్ పోర్టు అథార్టీ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# జెడ్ ప్లస్ భద్రత ఇస్తున్నట్లు కోర్టులో ప్రభుత్వం అబద్ధం చెప్తోంది.

11 సీట్లు వచ్చిన వైసీపీని చూస్తే కూటమి నేతలకు భయమెందుకు అని ప్రశ్నించారు. రాష్ట్రానికి సీఎంగా పనిచేసిన జగన్ కు భద్రత కల్పించడంలో కూటమి సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. జడ్ ప్లస్ కేటగిరి భద్రత కల్పించకుండా కుట్రలకు తెర లేపుతున్నారని ఫైర్ అయ్యారు.ఈ విషయంలో న్యాయ పోరాటం చేయాలని పార్టీ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇక లిక్కర్ స్కామ్ కేసులో మిథున్ రెడ్డి తో పాటు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఏం సంబంధం ఉందని ప్రశ్నించారు. ప్రభుత్వం విక్రయించే మద్యానికి ఎవరైనా కమీషన్లు ఇస్తారని అని ధ్వజమెత్తారు. ఇప్పుడు అధికారం ఉంది కదా అని.. ఎగిరెగిరి పడుతున్న వారికి.. తాము అధికారంలోకి రాగానే తగిన గుణపాఠం చెబుతామని రోజా కామెంట్ చేశారు. వైఎస్సార్‌సీపీ అధినేత,మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి భద్రతపై మాజీ మంత్రి ఆర్కే రోజా ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ జగన్ అధ్యక్షతన జరిగిన పీఏసీ సమావేశంలో పాల్గొన్న అనంతరం ఆర్కే రోజా మీడియాతో మాట్లాడారు.జెడ్ ప్లస్ భద్రత ఇస్తున్నట్లు కోర్టులో ప్రభుత్వం అబద్ధం చెప్తోంది. జిల్లాలకు వెళ్లినప్పుడు వైఎస్ జగన్‌కు భద్రత కల్పించడం లేదు. దీనిపై కేంద్రానికి ఫిర్యాదు చేస్తాం. ఎన్టీఆర్‌పైనే చెప్పులేసి చావుకు కారణమైన పార్టీ టీడీపీ.జగనన్నపై ఎలాంటి కుట్రలు చేస్తారోనని ఆందోళనగా ఉంది.మా నాయకులు,కార్యకర్తలపై తప్పుడు కేసులు పెడుతున్నారు. తప్పుడు కేసులు పెట్టేవారి వివరాలు నమోదు చేస్తాం. ఇందుకోసం ప్రత్యేకంగా యాప్‌ని రూపొందిస్తున్నాం. అధికారంలోకి రాగానే చక్రవడ్డీతో చట్టప్రకారం బదులిస్తాం' అని వ్యాఖ్యానించారుఉగ్రదాడి జరిగిన వెంటనే భద్రతాబలగాలు అప్రమత్తమయ్యాయని, ఉగ్రవాదుల కోసం వేట ప్రారంభించడంతో పాటు వారు దేశం దాటకుండా ఎక్కడికక్కడ చర్యలు చేపట్టాయని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ పై లోక్ సభలో చేపట్టిన చర్చలో హోంమంత్రి అమిత్ షా ఈ రోజు మాట్లాడారు. పహల్గామ్ ఉగ్రవాదులను తుదముట్టించేందుకు 'ఆపరేషన్ మహదేవ్' చేపట్టినట్లు వివరించారు.ఈ నెల 22న ఉగ్రవాదుల ఆచూకీ తెలిసిందని, దాచిగామ్ సమీపంలోని మహదేవ్ కొండల్లో ఉగ్రవాదులు దాక్కున్నట్లు గుర్తించామని చెప్పారు. దీంతో మహదేవ్ కొండల్లో గాలింపు చర్యలు చేపట్టి పహల్గామ్ ఉగ్రదాడి సూత్రధారి సులేమాన్ షా తో పాటు ముగ్గురు ఉగ్రవాదులను మన బలగాలు హతమార్చాయని వివరించారు. ఈ క్రమంలోనే తన ప్రసంగానికి పదే పదే అడ్డువస్తున్న ప్రతిపక్ష ఎంపీలకు అమిత్ షా చురకలంటించారు. సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ ను ఉద్దేశించి.. 'ఉగ్రవాదుల మతం చూసి బాధపడొద్దు' అంటూ కౌంటర్ ఇచ్చారు.పాకిస్థాన్ ను వెనకేసుకు వస్తే మీకు ఏమొస్తుందంటూ ప్రతిపక్ష ఎంపీలను నిలదీశారు. పాకిస్థాన్ తో మీరు చర్చలు జరుపుతారా అని నిలదీశారు. కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం ఇటీవలి వ్యాఖ్యలను గుర్తుచేస్తూ.. పాక్ ను రక్షిస్తే మీకు ఏమొస్తుందని ప్రశ్నించారు. ఉగ్రవాదులు పాకిస్థాన్ కు చెందిన వారేనని తాము వెల్లడిస్తే ఆధారమేంటని చిదంబరం ప్రశ్నిస్తున్నారని షా గుర్తుచేశారు. ఉగ్రవాదుల దగ్గర పాకిస్థాన్ లో తయారైన చాక్లెట్లు దొరికాయని షా తెలిపారు. ప్రతిపక్ష ఎంపీలు పాకిస్థాన్ ను ఎందుకు వెనకేసుకు వస్తున్నారని హోంమంత్రి నిలదీశారు.పహల్గామ్ ఉగ్రవాదులను మట్టుబెడితే దేశ ప్రజలతో పాటు ప్రతిపక్ష నేతలూ హర్షం వ్యక్తం చేస్తారని తాము భావించినట్లు అమిత్ షా పేర్కొన్నారు. అయితే, ప్రస్తుతం ప్రతిపక్ష ఎంపీల ప్రశ్నలు, చర్చలో వారి ప్రవర్తన చూస్తుంటే ఉగ్రవాదులను తుదముట్టించడం వారికి ఎలాంటి సంతోషాన్ని కలిగించలేకపోయినట్లు తెలుస్తోందని అమిత్ షా ఆరోపించారు.పహల్గామ్ లో చోటు చేసుకున్న ఘటనలపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. లోక్ సభలో ప్రకటన చేశారు. నిండు సభలో దీనిపై ఆయన మాట్లాడారు. పహల్గామ్ నరమేధం అనంతరం చోటు చేసుకున్న పరిణామాలన్నింటినీ ఒక్కటొక్కటిగా ప్రస్తావించారు.ఈ క్రమంలో ప్రతిపక్షాలపై ఘాటు విమర్శలనూ సంధించారు.ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ భూభాగంపైనున్న ఉగ్రవాద శిబిరాలను భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్, తాజాగా నిర్వహించిన ఆపరేషన్ మహదేవ్ కు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు అమిత్ షా. రెండు రోజుల్లోనే ఆపరేషన్ సింధూర్ నిలిపివేయడానికి గల కారణాలను కూడా సభకు వివరించారు.

# ప్రజల అంగీకారం లేకుండా స్మార్ట్‌మీటర్లు బిగించొద్దు

విశాఖపట్నంలో విద్యుత్‌శాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు.ప్రస్తుతం పారిశ్రామిక, వ్యాపార సంస్థలకు మాత్రమే స్మార్ట్‌మీటర్లు బిగించనున్నట్లు మంత్రి తెలిపారు. వ్యవసాయానికి వీటిని బిగించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. స్మార్ట్‌మీటర్లపై సోషల్‌మీడియాలో తప్పుడు ప్రచారం జరుగుతోందని, వీటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పీఎం సూర్యఘర్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని.. ప్రతి నియోజకవర్గంలో 10 వేల కనెక్షన్లు ఇవ్వాలన్నారు. శ్రీకాకుళ, విజయనగరం జిల్లాల్లో లో వోల్టేజ్ సమస్యలను పరిష్కరించాలని ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజను మంత్రి గొట్టిపాటి ఆదేశించారు.ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపుపై వామపక్షాలు, ప్రజా సంఘాలు ఆందోళన చేస్తున్న విషయం విదితమే. స్మార్ట్ మీటర్ల వల్ల అధికంగా బిల్లులు వస్తున్నాయన్న ప్రచారంతో చాలా మంది వినియోగదారులు వీటి బిగింపును వ్యతిరేకిస్తున్నారు.ఈ క్రమంలో స్మార్ట్ మీటర్ల అంశంపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టతనిచ్చారు. ప్రజల అంగీకారం లేకుండా ఇళ్లకు స్మార్ట్ మీటర్లు బిగించవద్దని అధికారులను ఆదేశించారు. ప్రజామోదం లేకుండా ఏ విషయంలోనూ ముందుకు వెళ్లకూడదని అన్నారు. విశాఖపట్నంలో నిన్న మంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు.పారిశ్రామిక, వ్యాపార సంస్థలకు మాత్రమే ప్రస్తుతం స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగానికి వీటిని బిగించే ఆలోచన లేదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో స్మార్ట్ మీటర్లపై తప్పుడు ప్రచారం జరుగుతోందని అన్నారు. వీటిపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.పీఎం సూర్య ఘర్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతి నియోజకవర్గంలో 10 వేల కనెక్షన్లు ఇవ్వాలని సూచించారు. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో లోఓల్టేజ్ సమస్యలను పరిష్కరించాలని ఏపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్‌ను మంత్రి ఆదేశించారు. అనేది మన రాజ్యాంగ విలువలకు ద్రోహం చేసినట్లే అవుతుందని సోనియా గాంధీ ప్రముఖ హిందీ వార్తాపత్రిక దైనిక్ జాగరణ్‌లో ప్రచురితమైన ఒక వ్యాసంలో పేర్కొన్నారు. గాజాపై ఇజ్రాయెల్ జరుపుతున్న విధ్వంసకర దాడి విషయంలో ప్రధాని మోదీ మౌనం వహించడం తనను తీవ్ర నిరాశకు గురిచేసిందని ఆమె అన్నారు. గాజా ప్రజలకు అనుకూలంగా భారత్ స్పష్టమైన, ధైర్యమైన వైఖరిని ప్రకటించాలని సోనియా గాంధీ కోరారు. పాలస్తీనా భూభాగంలో ఇజ్రాయెల్ సాగిస్తున్న సైనిక చర్యపై ప్రధాని మోదీ సిగ్గుపడే మౌనం అవలంభిస్తున్నారని ఆమె ఆరోపించారు.ఇజ్రాయెల్ చర్యలను అనాగరికం, జాతిహత్యగా సోనియా అభివర్ణించారు. 1988లో పాలస్తీనా దేశాన్ని అధికారికంగా గుర్తించిన మెదటి దేశాలలో భారతదేశం ఒకటని ఆమె పేర్కొన్నారు. 2023, అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై పాలస్తీనా మిలిటెంట్ గ్రూప్ హమాస్ జరిపిన దాడులను ఎవరూ సమర్ధించలేదన్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. ఇజ్రాయెల్ రెండేళ్ల దాడుల కారణంగా ఇప్పటివరకూ 17 వేల మంది చిన్నారులతో సహా, 55 వేలమంది హతమయ్యారని సోనియా గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం ఇజ్రాయెల్ రక్షణ దళాలు గాజాపై సైనిక దిగ్బంధనను విధించాయని, ఉద్దేశపూర్వకంగా అక్కడి జనాభాకు మందులు, ఆహారం, ఇంధన సరఫరాను అడ్డుకున్నాయని సోనియా గాంధీ ఆ వ్యాసంలో రాశారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌లు వారి కుటుంబ వ్యాపారమైన రియల్ ఎస్టేట్ కోసం గాజాలో కొత్త నగరాన్ని నిర్మించాలని యోచిస్తున్నారని సోనియా ఆరోపించారు. అయితే ఇజ్రాయెల్‌ను అంతర్జాతీయ న్యాయస్థానం ముందుకు తీసుకెళ్లడంలో దక్షిణాఫ్రికా ధైర్యమైన అడుగు వేసిందని సోనియా పేర్కొన్నారు. ఫ్రాన్స్.. పాలస్తీనా దేశాన్ని గుర్తించిందని, బ్రిటన్, కెనడా తదితర దేశాలు ఇజ్రాయెల్ నేతలపై ఆంక్షలు విధించాయని సోనియా పేర్కొన్నారు.భారతదేశం ప్రపంచ న్యాయానికి చిహ్నంగా నిలిచిందని, వలసవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ ఉద్యమాలకు ప్రేరణ కల్పించిందని, దక్షిణాఫ్రికాలో వర్ణవివక్షకు వ్యతిరేకంగా అంతర్జాతీయ పోరాటానికి నాయకత్వం వహించిందని గుర్తు చేశారు.

# నీళ్లు చంద్రబాబుకు.. నిధులు రాహుల్‌కు



నిధులు, నియామకాలు కల్పిస్తే.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నీళ్లు నారా చంద్రబాబునాయుడికి, నిధులు రాహుల్‌గాంధీకి, నియామకాలు చంద్రబాబు తొత్తులకు ఇస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో అవినీతి, అక్రమాలు పెరిగి ప్రజాధనం లూటీ అవుతోందని ఆరోపించారు. కేటీఆర్ ఆదివారం హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో పర్యటించారు. గిఫ్ట్ ఏ స్మైల్ కింద పరకాలలో 'పోచంపల్లి ఫౌండేషన్'ఆధ్వర్యంలో మహిళలకు కేసీఆర్ కిట్లు, కుట్టు మెషీన్లు పంపిణీ చేశారు. అనంతరం పరకాల, మొగుళ్లపల్లి, భూపాలపల్లిలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సదస్సులో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి సొంత జిల్లా నాగర్‌కర్నూల్‌లో 111 మంది గురుకుల విద్యార్థులకు ఫుడ్‌పాయిజన్ అయినట్టు తెలిసిందని ఆందోళన వ్యక్తంచేశారు. 20 నెలల కాంగ్రెస్ పాలనలో పదుల సంఖ్యలో విద్యార్థులు మరణిస్తే ప్రభుత్వం ఏం చేస్తుందని నిలదీశారు. మీ పిల్లలకు ఇలాంటి విషాహారమే పెడతారా? అని ప్రశ్నించారు. అందాల పోటీలకు వచ్చిన ప్రపంచ సుందరీమణులు, వారిని చూసి సొంగకార్చే వారి కోసం ఒక్కో భోజనానికి రూ.లక్ష చెల్లించిన ఈ ప్రభుత్వం.. విద్యార్థులకు రూ.150 వెచ్చించలేదా? అని ప్రశ్నించారు.

అఖండ భూమి

బుధవారం 30-07-2025

# జిల్లాలో ఘనంగా నాగుల పంచమి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 29 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లాలోని ఆయా గ్రామ, పట్టణాలలో నాగుల పంచమి పండగ ను ప్రజలు ఘనంగా మంగళవారం జరుపుకున్నారు. జిల్లాలోని అన్ని మండల గ్రామాలలో నాగుల పంచమి రోజున పాముల పుట్టల వద్ద, కొబ్బరికాయలు కొట్టి, నాగదేవతకు పాలు పోసి భక్తిశ్రద్ధలతో వేడుకున్నారు.

# బీసీ కులాల డాక్టర్లలకు సన్మానం...
# తెలంగాణ రాష్ట్ర ఎంపీసీ చైర్మన్ జరిపేటి జైపాల్.



**రంగారెడ్డి జూలై 29 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ బీసీ ఫెడరేషన్ కులాల సమితి ఆధ్వర్యంలో బిసి కులాలకు సంబంధించిన డాక్టర్లకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మూర్తి శ్రీకాంత్ గౌడ్, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, గ్రంథాలయ కార్పొరేషన్ చైర్మన్ రియాజ్ హాజరయ్యారు. ఈకార్యక్రమంలో డాక్టర్లను శాలువా, షీల్డ్ తో సత్కరించడం సన్మానించడం జరిగిందన్నారు

# బిసి రిజర్వేషన్లను
# అడ్డుకునేందుకే బిజెపి, బిఆర్ఎస్ నాటకాలు

ప్రభుత్వ విప్ బీర్ల ఆరోపణ....



**ఆలేరు జూలై 29 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం బీసీల అభ్యున్నతి కోసం 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసేందుకు శాసనసభలో తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వ అనుమతి కోసం ఢిల్లీకి పంపించి, ఢిల్లీలో పెద్ద ఎత్తున ప్రయత్నాలు చేస్తుంటే, రాష్ట్రంలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేస్తూ, రాష్ట్ర ప్రజలకు అయోమయానికి గురిచేస్తూ, బీసీ రిజర్వేషన్ల అంశాన్ని మరుగున పడేసేందుకు రూపాయి కారు ఒప్పందంతో చేస్తున్న కుట్రలో భాగమేనని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆరోపించారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఆయన అఖండ భూమి ప్రతినిధితో మాట్లాడుతూ గల్లీలలో ఒకరిపై ఒకరు ఆరోపణలు చేస్తూ, ఢిల్లీలో చీకటి ఒప్పందాలు కుదుర్చుకోవడంలో వారికి వారే సాటి అని అన్నారు. బీసీల అంశాన్ని యావత్ భారతదేశంలోని బీసీలు గమనిస్తున్న విషయాన్ని మర్చిపోవద్దని హెచ్చరించారు....

# ఆదర్శంగా నిలుస్తున్న ప్రధానోపాధ్యాయులు



**బెల్లంపల్లి జూలై 29 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా జాజ్జరవెల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంకతి తిరుపతి తన సొంత ఖర్చుతో 49 మంది విద్యార్థులకు 6000 విలువగల ఐడికార్డ్స్,టై,బెల్టు ఉచితంగా పంపిణీ చేశారు.అలాగే సహ ఉపాధ్యాయురాలు రాథోడ్ సంగీత ఐదువేల విలువగల బ్యాగులను సొంత ఖర్చుతో ఉచితంగా పంపిణీ చేశారు.గత నాలుగు సంవత్సరాలుగా విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు,ఐడి కార్డ్, కాపీరైటింగ్ బుక్కులు,పెన్నులు,పెన్సిళ్ళు పిల్లలకు ఉచితంగా ఇస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన మండల విద్యాధికారి సెడ్మిక రాము మాట్లాడుతూ...గ్రామంలోని మొత్తం విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నందుకు హాజరు శాతం పెంచుతున్నందుకు ఉపాధ్యాయులను అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సునీత బానేష్,తల్లిదండ్రులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు...

## పేద విద్యార్థుల చదువుకు అండగా నిలిచిన బీర్ల ఫౌండేషన్



**యాదగిరిగుట్ట జూలై 29 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన ఎర్ర నరసింహ కుమార్తెల విద్యాభ్యాసం కోసం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత అండగా ఉంటామని హామీ ఇస్తూ, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. విద్యార్థుల చదువుల కోసం నిరంతరం సహాయం అందించేందుకు బీర్ల ఫౌండేషన్ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

# మంత్రి సీతక్కని సన్మానించిన
# కాంగ్రెస్ యువజన నాయకుడు నాగేంద్ర వర్మ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 29 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర పంచాయతీ రాజ్. శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను దోమకొండ మండల యువజన కాంగ్రెస్ నాయకుడు పిన్నెం నాగేంద్ర వర్మ శాలువా కప్పి మంగళవారం సన్మానించారు. దోమకొండ మండల కేంద్రంలోని స్థానిక పెద్దమ్మ ఫంక్షన్ హాల్ లో సీతక్కను శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకుడు వినీత్ తో పాటు పలువురు ఉన్నారు.

## ఆసుపత్రి పరిధిలో ఆరోగ్యకరమాలు పకడ్బందీగా నిర్వహించాలి





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 29 (అఖండ భూమి న్యూస్):** ఆసుపత్రి పరిధిలో ఆరోగ్య కార్యక్రమాలను పకడ్బందీగా అమలుచేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. మంగళవారం భిక్కనూరు మండలం జంగంపల్లి పల్లె దవాఖానాను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓపి, ఏఎన్సి చెకప్, తదితర వివరాలను వాకబు చేశారు. ఆసుపత్రి పరిధిలో తరచు ఫీవర్ సర్వే నిర్వహించాలని, ఎక్కడైనా డెంగ్యూ వంటి వ్యాధులు నిర్ధారణ అయితే వెంటనే వైద్యులను అప్రమత్తం చేసి మెడికల్ క్యాంపులను నిర్వహించాలని ఆదేశించారు. ఆశాల ద్వారా ఏఎన్సి చెకప్, సామ్/మామ్ పిల్లల ఆరోగ్య సంరక్షసక్రమంగా ఉండాలని, మండలంలో ఎక్కడ నీరు నిలువ కాకుండా చూసుకోవాలని, శానిటేషన్ పనులు సక్రమంగా జరగాలని ఆదేశించారు. ఆసుపత్రిలో నిర్వహించే రోజువారీ కార్యక్రమాలను రిజిస్టర్లలో నమోదు చేయడంతోపాటు వాటిని ధృవీకరించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఆలస్యం కాకుండా చూడాలని, ఇసుక, మొరం కొరకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్, డిప్యూటీ విద్యాధికారి ప్రభుకిరణ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# దేవాలయ శాఖ అసైన్డ్ భూములను రక్షించండి

సిపిఎం ఆధ్వర్యంలో మంత్రి సీతక్కకు వినతి..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 29 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లాలో ఉన్న ప్రభుత్వ భూములు దేవాలయ భూములు అసైన్డ్ భూములను కబ్జాల నుండి రక్షించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కకు మంగళవారం వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కె చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వేల ఎకరాల ప్రభుత్వ భూములు దేవాలయ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని రియల్ ఎస్టేట్ వారు కబ్జాలు చేస్తూ వెంచర్ల ఏర్పాటు చేస్తున్నారని అన్నారు బిక్నూర్ సిద్ధ రామేశ్వర టెంపుల్ సంబంధించిన వెయ్యి ఎకరాల భూమి, మాచారెడ్డి చౌరస్తా వెంకటేశ్వర టెంపుల్ భూములు ,నగర రామయ్య భూములతో పాటు జంగంపల్లి గ్రామంలో 1200 ఎకరాల అసైన్డ్ భూమి, దోమకొండ మండల కేంద్రంలోని దేవాదాయ శాఖ పరిధిలోని పలు ఆలయాల భూములు కబ్జాకు గురైన విషయం ప్రజలకు, నాయకులకు ,అధికారులకు విధితమే దీనిని వెంటనే చర్యలు తీసుకొని రక్షించాలని మంత్రి ని కోరారు. దేవాలయ భూముల ఆక్రమణ ల వెనక రాజకీయ పలుకుబడి ఉన్న నాయకులు ఉన్నారని వారి చెర నుండి భూముల సర్వే చేసి కాపాడాలని అన్నారు.అదేవిధంగా జిల్లాలో చెరువులు, కుంటలు కూడా కబ్జాలు చేస్తున్నారని జిల్లా అధికార యంత్రాంగం చూసి చూడనట్టు ఉంటుందని అన్నారు. అదేవిధంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో అశోక్ నగర్, పాతరాజంపేట్ దగ్గర రైల్వే బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలని ఆటోనగర్ ఏర్పాటు కోసం స్థలం కేటాయించాలని అన్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రంలో మధ్యలో ఆగిన సమీకృత మాంసం మార్కెట్ , కూరగాయల మార్కెట్ ని పున ప్రారంభించి త్వరితగతిన నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. వెంటనే పలు సమస్యలను పరిష్కరించాలని మంత్రివర్యులతో కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్ ,మోతీరామ్ నాయక్ ,కొత్త నరసింహులు ,జిల్లా కమిటీ సభ్యులు ముదాం అరుణ్ లు పాల్గొన్నారు.

# బ్యాంక్ స్ట్రీట్ ఉప పోస్ట్ ఆఫీస్ ను హెడ్ పోస్ట్ ఆఫీస్ లో విలీనం చేయొద్దు

బ్యాంక్ స్ట్రీట్ ఉప పోస్ట్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించిన పెన్షన్ దారులు

పెన్షన్ దారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని విలీనం ఆలోచన విరమించుకోవాలి

బి ఆర్ ఎస్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆకుల లవకుశ



**సూర్యాపేట, జూలై 29 (అఖండ భూమి న్యూస్):** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 25వ వార్డులో కొనసాగుతున్న బ్యాంక్ స్ట్రీట్ ఉప పోస్ట్ ఆఫీస్ ను హెడ్ పోస్ట్ ఆఫీస్ లో విలీనం చేయాలనుకునే ఆలోచనను వెంటనే విరమించుకోవాలని బిఆర్ఎస్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆకుల లవకుశ డిమాండ్ చేశారు. పెన్షన్ దారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఆ ఆలోచనను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బ్యాంక్ స్ట్రీట్ ఉప తపాల కార్యాలయం ముందు పెన్షన్ దారులతో కలసి ధర్నా నిర్వహించి మాట్లాడారు. ఈ పోస్ట్ ఆఫీస్ కింద 3వేల మంది పెన్షన్ దారులతో పాటు 3వేల మంది ఖాతాదారులు ఉన్నారని దీన్ని హెడ్ పోస్ట్ ఆఫీస్ లో విలీనం చేయడంతో వృద్ధులు వికలాంగులు పెన్షన్లు తీసుకునేందుకు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఇదే పోస్ట్ ఆఫీస్ ని గతంలో చర్చి కాంపౌండ్ ప్రాంతంలో నిర్వహించగా దూర భారం కావడంతో తాము అధికారులకు విన్నవించిన వెంటనే 25వ వార్డులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఇటీవల పోస్ట్ ఆఫీస్ విజిట్ కు వచ్చిన పిజిఎం ఇక్కడ పోస్ట్ ఆఫీస్ లో ఖాతాలు లేవని కేవలం పెన్షన్ల కోసమే కొనసాగుతుందని చెబుతూ దీన్ని హెడ్ పోస్ట్ ఆఫీస్ లో విలీనం చేయాలని రిపోర్టు ఇవ్వడం సరికాదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ దారుల జీవితాలతో చెలగాటాలాడుతూ ఉప పోస్ట్ ఆఫీస్ లను ఎత్తివేయాలని చూడడం దారుణం అన్నారు. పేదలు, వృద్ధులు, వికలాంగులను దృష్టిలో ఉంచుకొని బ్యాంకు స్ట్రీట్ పోస్ట్ ఆఫీస్ ను ఇక్కడే కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వృద్ధులు, వికలాంగులు న్, పెన్షన్ దారులతో కలిసి పెద్ద ఎత్తున పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు అర్వపల్లి లింగయ్య, బైరు వెంకన్న ముదిరాజ్, వృద్ధులు, వికలాంగులు, పెన్షన్ దారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పని గంటల పెంపు జీవో 282 ను తక్షణమే రద్దు చేయాలి

నాలుగు లేబర్ కోడ్ లను విరమికోవాలని అసెంబ్లీ లో తీర్మానం చేయాలి.

ఆటో %డ% మోటార్,హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలి.

జూలై 31న ఛలో కలెక్టరేట్.

గొడ్డలి నర్సయ్య టియుసిఐ జిల్లా అధ్యక్షులు

**సూర్యాపేట, జూలై 29 (అఖండ భూమి న్యూస్):** కార్మికుల హక్కుల సాధనకై జులై 31న కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నా ను జయప్రదం చేయాలని టియుసిఐ జిల్లా అధ్యక్షులు గొడ్డలి నర్సయ్య పిలుపునిచ్చారు. ఈ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కార్మికుల అడ్డాల దగ్గర కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కరపత్రాలతో ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా టియుసీఐ జిల్లా అధ్యక్షులు గొడ్డలి నర్సయ్య మాట్లాడుతూ రాష్ట్రం, దేశంలో కార్మికులు పనిచేస్తున్న పని ప్రదేశంలో అనేక రకమైన సమస్యలను,ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు అన్నారు. సకాలంలో జీతాలు ఇవ్వకుండా నెలల తరబడి పెండింగ్ లో పెట్టడం వలన కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి అన్నారు. ఈ ఎస్ ఐ, పి ఎఫ్ లు అడిగితే యాజమాన్యం పనిలో నుండి తొలగించడానికి పూనుకుంటుంది అన్నారు. అవుట్సోర్సింగ్,కాంట్రాక్టు వ్యవస్థను తీసుకొచ్చి పన్నెండు గంటలకు పని చేయిస్తు పని భారం పెంచుతున్నారని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు వచ్చే బకాయిలు ఇంతవరకు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. భవన నిర్మాణరంగ కార్మికులకు సంక్షేమ పథకాలను పెంచి,ప్రైవేట్ ఇన్సూరెన్స్ కార్మికులకు అప్పగించడాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఆటో రంగ,హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి అన్నారు.కార్మికులందరికీ నెలకు 26వేల జీతం ఇవ్వాలని, ఆటో కార్మికులకు, పేద భూమిలేని వ్యవసాయ కూలీలకు 12000వేల రూపాయలు ఇవ్వాలని, ప్రతి ఒక్క కార్మికునికి చట్టభద్దమైన హక్కులు కల్పించాలని కోరారు.స్వాతంత్ర్యం రాకముందే 1926లోనే కార్మిక చట్టాలు రూపొందాయని అలా పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తున్న బీజేపీ దానికి వత్తాసు పలుకుతున్న ప్రభుత్వాల కుట్రలను కార్మికులంతా సంగటితమై తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు గులాం హుస్సేన్, డివిజన్ నాయకులు ఉత్తరాది మోహన్,రాములు,నగేష్,సైదులు,కృష్ణ, అంజయ్య, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను కోటేశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

సంక్షేమ పథకాలు లో తెలంగాణ రాష్ట్రం ముందంజ.

డ్వాక్రా మహిళలు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల ఇన్సూరెన్స్..

సాధారణ మరణం పొందిన మహిళల కు రెండు లక్షలు...

డ్వాక్రా మహిళలను హార్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యం..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 29 (అఖండ భూమి న్యూస్):** జిల్లా ఇన్చార్జి మంత్రి దానసరి అనసూయ సీతక్క. రాష్ట్రంలోని ప్రతి మహిళను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర పంచాయితీరాజ్, మహిళా శిశుసంక్షేమ శాఖ మరియు జిల్లా ఇంచార్జిమంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. మంగళవారం కామారెడ్డి జిల్లా దోమకొండ గ్రామంలోని శ వనదుర్గ పెద్దమ్మతల్లి కళ్యాణ మండపంలో దోమకొండ, బీబీపేట్ మండలాల్లోని లబ్ధిదారులకు నూతన ఆహార భద్రత కార్డుల పంపిణీ మరియు అదనపు సభ్యుల చేర్పు లేఖలను రాష్ట్ర పంచాయితీరాజ్, మహిళా శిశుసంక్షేమ శాఖ జిల్లా ఇంచార్జిమంత్రి ధనసరి అనసూయ (సీతక్క), ప్రభుత్వ సలహాదారు ( ఎస్సీ, ఎస్టీ, ఒబిసి, మైనారిటీ సంక్షేమం) షబ్బీర్ అలీ లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా దోమకొండ మండలంలోని 352 మంది లబ్ధిదారులకు, బీబీపేట్ మండలంలోని 555 మంది లబ్ధిదారులకు నూతన ఆహార భద్రత కార్డుల పంపిణీ మరియు అదనపు సభ్యుల చేర్పు లేఖల పంపిణీ చేశారు. జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క మాట్లాడుతూ 2004 నుండి 2014 వరకు పేద వారికి ప్రభుత్వం రేషన్ కార్డులను అందించిందని, తిరిగి ఈ రోజు పంపిణీ చేసుకోవడం జరుగుతుందని అన్నారు. రేషన్ కార్డు ద్వారా ఇంట్లో ప్రతి ఒక్కరికి 6 కిలోల బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, దీని ద్వారా ఒక్క బియ్యం కొరకు పెట్టే ఖర్చు ఎంత తగ్గుతుందో ఒక సారి ఆలోచించుకోవాలని అన్నారు. పేదల కడుపు నింపడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని. మూడు నెలలకు సరిపడా సరుకులు ముందస్తు గానే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, వడ్డీలేని రుణాలు అన్ని కేవలం మహిళల పేరిట మాత్రమే ఇవ్వడం జరుగుతుందని. మహిళలు సంతోషంగా ఉంటేనే సమాజం, కుటుంబం బాగుంటుందని భావించి ప్రభుత్వం ఏర్పడ్డ మొదటగా చేతిలో చిల్లీ గవ్వ లేక పోయిన చదువుకోడానికి, పనులకు వెళ్లే అడ కూతుళ్ళకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామనీ, దేశంలో ఎక్కడ లేని విధంగా పెద్దింటి బిడ్డల కోసం 500 లకే గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, ప్రస్తుతం మహిళా సంఘ సభ్యులకు వడ్డీ భారం పడకుండా 26 వేల కోట్ల రూపాయలు ఇస్తున్నామని, కోటి రూపాయలు స్త్రీ నిధి అందిస్తున్నామని, ఈ డబ్బులను వృధా చేసుకోరాదని అన్నారు. మహిళా సంఘంలో ఎవరైన ఆపతిలో ఉంటే వారికి ఆ సమయంలో వడ్డీ లేని రుణాలు ఇవ్వడంతో పాటు , ప్రదవశాత్తు మహిళ చనిపోయే వారికి 10 లక్షల ప్రమాద బీమా ఇవ్వడం జరుగుతుందని, ఇప్పటి వరకూ చనిపోయిన వారికి 40 కోట్ల రూపాయలను, ప్రతిఒక్కరికి 10 లక్షల చొప్పున ఇవ్వడం జరిగిందని స్పష్టం చేశారు. మహిళా సంఘంలో రుణం తీసుకున్న తర్వాత అనుకొని కారణాలతో మహిళా చనిపోతే ఆ రుణభారం వారి కుటుంబాలపై పడకుండా 2 లక్షల రూపాయలు ప్రభుత్వం మాఫీ చేస్తుందని, అదేవిధంగా 60 ఏండ్లు దాటిన మహిళకు, 15 సంవత్సరాలు దాటిని బాలికలకు మహిళా సంఘంలో సభ్యులుగా ప్రభుత్వం అవకాశం కల్పిస్తుందని తెలిపారు. ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని. ఇళ్లు కట్టుకునే ఆర్థిక స్తోమత లేని వారికి మహిళా సంఘాల ద్వారా రుణం కూడా ఇప్పిస్తామని, రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంఘాల మహిళలకు ప్రతి నెల అద్దె బస్సుల రాబడిని అందించడం జరిగిందని అంతేకాకుండా కుట్టు మిషన్ పై ఆధారపడిన వారికి స్కూల్ యూనిఫామ్ పని అప్పగించడం, పెట్రోల్ బ్యాంకులు ఇప్పించడం జరుగుతుందని, ప్రభుత్వం ఏదైనా పేదలకు రేషన్ కార్డు ద్వారా బియ్యం పంపిణీ చేయడం ఆగకూడదని గతంలోనే చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. తల్లి దండ్రుల లేని పిల్లకు మిషన్ వాత్స్యాల కార్యక్రమం కింద నెలకు సబ్సిడీ అందిస్తున్నామని, ఆరోగ్య శ్రీ అవకాశం కూడా కల్పించడం జరుగుతుందని అన్నారు. షబీర్ అలీ లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ దాదాపు 13 సంవత్సరాల తరువాత నూతన రేషన్ కార్డులు దాదాపు 4 వేల పైన పంపిణీ చేయడం జరిగిందని, కొత్తగా పిల్లల పేర్లు రేషన్ కార్డులలో జమ చేయడం జరిగిందని, ఇది నిరంతర ప్రక్రియ అని, ఎప్పటికప్పుడు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తామని తెలిపారు, ఇది ఇందిరమ్మ రాజ్యమని అందరి సంక్షేమం కొరకు పని చేస్తుందని అన్నారు. లబ్ధిదారులందరికీ సన్న బియ్యం అందిస్తున్నామని, భారత దేశంలో ఏ రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ లేదని ఒక్క తెలంగాణ లోనే సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు, ప్రభుత్వం ఏర్పడ్డ కొంత కాలంలోనే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని, మహిళలు కోటీశ్వరులను చేయాలని పెట్రోల్ పంపులు, ఉచిత రవాణా సదుపాయం కల్పించామని, 5 లక్షలు ఇంటి నిర్మాణం కొరకు ఇస్తున్నామని, ఇళ్ల మంజూరులో చిన్న చిన్న సమస్యలతో కొందరు లబ్ధిదారులు ఇబ్బందులకు గురవుతున్నారని వారి పట్ల సానుకూలంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు. మండలం ఆర్థికంగా వెనుకబడి ఉందని 85 శాతం మహిళలు బీడీ కార్మికులకు ఉన్నారని, వారి అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, ప్రతి ఒక్కరికి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమలో చివరిగా అనాథ పిల్లలకు ఆరోగ్య శ్రీ కార్డులను, నూతన లబ్ధిదారులకు రేషన్ కార్డులను, బ్యాంకు లింకేజి 45 సంఘాలకు 5 కోట్లు, స్త్రీనిధి ఒక కోటి రూపాయల చెక్కులను పంపిణీ చేసి వనమహోత్సవం కార్యక్రమలో భాగంగా మంతులు, కలెక్టర్ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, మార్కెట్ కమిటీ చైర్మన్, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ చైర్మన్, డిఆర్డిఓ, జిల్లా సంక్షేమ అధికారి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విస్తృత సమావేశానికి చౌటుప్పల్
# బయలుదేరిన సిపిఎం శ్రేణులు లు



**ఆలేరు జూలై 29 (అఖండ భూమి న్యూస్):** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో జరిగే సిపిఎం పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి ఆలేరు పట్టణం నుండి పార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆలేరు పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు పోటీపడి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని ఆరోపించారు. గత ఎన్నికలకు ముందు పాలక ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను కుందలో తొక్కి, కార్పొరేట్ సంస్థల కను సైగలలో ప్రభుత్వాలను నడిపిస్తున్నాయని గజమెత్తారు. ప్రజల ఓట్లతో పెద్ద నెత్తిన పాలక ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని మరచి పాలన చేయడం సమాజానికి మంచిది కాదని అన్నారు. రోజురోజుకూ పెరుగుతున్న నిరుద్యోగాన్ని అరికట్టడంలో విఫలం చెందాయని తెలిపారు. జిల్లాస్థాయి విస్తృత సమావేశానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, ఇతర సిపిఎం పార్టీ అగ్ర నాయకులు హాజరై పార్టీ శ్రేణులకు దశ దిశ నిర్దేశం చేస్తారని చెప్పారు. పాలక ప్రభుత్వాలు ప్రాణం ఇస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించేందుకు ఈ సమావేశాలు దోహదం చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మోరిగాడి రమేష్, వడ్డేమాన్ బాలరాజు, తాళ్లపల్లి గణేష్, బొప్పిడి యాదగిరి, ఘనగాని మల్లేశం, చెక్క పరుశరాములు, చేన్న రాజేష్, వడ్డేమాన్ విప్లవ్, బర్ల సిద్దులు, ఘనగాని రాజు, తదితరులు పాల్గొన్నారు...

అఖండ భూమి

బుధవారం 30-07-2025

# ఎమ్మెల్యే సారు జర బెల్లంపల్లి రోడ్లను పట్టించుకోండి సారూ

గుంతల మయంతో అస్తవ్యస్తంగా మారిన బెల్లంపల్లిలోని ప్రధాన రహదారులు

ఎంసిపిఐ(యూ)పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్



**బెల్లంపల్లి జూలై 29 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ ఎంసీపీఐ(యూ)పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం జరిగింది.ఈ సందర్భంగా ఎంసిపిఐ(యూ)పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ...బెల్లంపల్లిలో ఏరియా అస్పత్రి నుండి మొదలుకుంటే కొత్త బస్టాండ్ వరకు రోడ్డు గుంతలు పడి అధ్వాణంగా మారింది.బెల్లంపల్లిలోని ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ప్రతి సంవత్సరం వర్షాకాలం వచ్చిందంటే ఇదే తంతు కొనసాగుతుందని సంవత్సర కాలంలో మూడు నెలలు మాత్రమే రోడ్డు సక్రమంగా ఉంటుందని తాత్కాలికంగా మట్టి పోసి నింపడమే తప్ప రోడ్డుకు శాశ్వత పరిష్కారం మాత్రం చేయడం లేదని రోడ్డు ఇలా గుంతలు పడడం వల్ల ఎంతోమంది ద్విచక్ర వాహనదారులు కింద పడిపోయి కాళ్లు చేతులు విరగొట్టుకునే పరిస్థితి ఏర్పడుతున్నాయని,దీనివల్ల ఎంతో మంది కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఒకసారి బెల్లంపల్లిలో ఉన్న అధికారులు అందరూ కూడా వారి వారి ప్రభుత్వ వాహనాలల్లో తిరగకుండా ఒకసారి మంచి మనసు చేసుకొని ద్విచక్ర వాహనాల మీద వెళ్తే ప్రజల బాధ వారికి అర్థమవుతుందన్నారు.ఇప్పటికైనా సంబంధిత ఎమ్మెల్యే స్పందించి ఏరియా అస్పత్రి నుండి కొత్త బస్టాండ్ వరకు కొత్త రోడ్డును ఎపించి బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజల ప్రాణాలను కాపాడాలని, అదేవిధంగా రోడ్లు ఊడువక దుమ్ము, దూలి,కండ్లలో పడి ప్రజలు ఇబ్బందులు ఎదురకొంటున్నారని వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్లకు ఇరువైపులా వూడిపించి ప్రజలకు ఇబ్బంది కలగకుండ చూడాలని ఎంసిపిఐ(యూ)పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.లేనియెడల ఎంసీపీఐ(యు)పార్టీ ఆధ్వర్యంలో తగు ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్,మండల కార్యదర్శి ఆరేపల్లి సతీష్,తొగరి రాహుల్ తదితరులు పాల్గొన్నారు...

# వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో గల స్థానిక సంస్థలను కైవసం చేసుకోవాలి

కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు దశ దిశ నిర్దేశం చేసిన మీనాక్షి నటరాజన్....

**ఆలేరు జూలై 29 (అఖండ భూమి న్యూస్):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని అన్ని స్థానాలను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కైవసం చేసుకునే విధంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం ప్రత్యేక సమావేశం రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ అధ్యక్షతన జరగగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు లోపాయి కారి ఒప్పందంతో కాంగ్రెస్ పార్టీని ప్రజలలో అప్రతిష్ట పాలు చేసేందుకు చేస్తున్న కుట్లను తిప్పి కొట్టాల్సిన ఆవశ్యకతను వివరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అనుసరించాల్సిన విధివిధానాలను సూచించారు. ఈ కార్యక్రమంలో సహ ఇంచార్జి విశ్వనాథన్, వరంగల్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్, మాజీ మేయర్ స్వర్ణ, పిసిసి ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్, ధర్మారావు, చిట్ల సత్యనారాయణ, దుద్దిల్ల శ్రీనివాస్, నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలు, పట్టణాల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నేతలు, తదితరులు పాల్గొన్నారు....




# గ్రామంలో మౌలిక వసతులను ఏర్పాటు చేయాలి

సిపిఎం మండల కార్యదర్శి బత్తుల డిమాండ్...



**బూర్గంపాడు జూలై 29 (అఖండ భూమి న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుర్గంపాడు మండలంలోని సారపాక గ్రామంలోని సుందరయ్య నగరంలో మంగళవారం నాడు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ఇంటింటికి తిరిగి అభిప్రాయ సేకరణ చేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి భత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మౌలిక సమస్యల పరిష్కారం కోసం అధికారుల దృష్టికి అనేకసార్లు తీసుకువెళ్లిన ఎలాంటి ప్రయోజనం లేకపోయిందని అన్నారు. గ్రామంలోని రోడ్లు, మురుగు కాలువల వ్యవస్థ అత్యంత దారుణంగా ఉందని తెలిపారు. మంచినీళ్ల మురుగు కాలువలో లీకై మంచినీళ్లు కూడా దుర్వాసన వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇండ్లను సుందరయ్య నగర్ లోని రేకులు వేసుకొని, అర్ధాలు కట్టుకున్న దాదాపు 50 కుటుంబాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంటి నెంబర్, విద్యుత్ స్తంభాలు లేకపోవడం, విద్యుత్తు తీగలు ఇళ్లపై నుండి వెళ్లడం అత్యంత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులను అందించి, ఆత్మీయ భరోసా 12 వేల రూపాయలు, సబ్సిడీ గ్యాస్, మహాలక్ష్మి పథకంలో భాగంగా 2500, బాసర పెన్షన్లు నాలుగువేల రూపాయలు, వికలాంగులకు 6000 రూపాయలను పెన్షన్ ప్రకటించి, నేటి వరకు అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. గ్రామంలో మౌలిక వసతుల కోసం అధికారులు చర్యలు తీసుకోకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకురాలు ఎస్ కె ఆబిదా, మన్యం చంద్ర, మాలోత్ రాందాస్, బెల్లంకొండ లక్ష్మి, పాయం లలిత, నక్క సరళ, భూలక్ష్మి, అనూష, భత్తుల పద్మ, భవాని, లక్ష్మి, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు....

# ఆహార భద్రత కార్డులనులబ్ధిదారులకు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నర్సాపూర్ శాసన సభ్యులు సునీత లక్ష్మారెడ్డి






**(నర్సాపూర్ మండల్ ప్రతినిధి జూలై 29 (అఖండ భూమి న్యూస్):** ఆహార భద్రత కార్డులనులబ్ధిదారులకు పంపిణీ .చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నర్సాపూర్ శాసన సభ్యులు సునీత లక్ష్మారెడ్డి అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తున్నామని. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మంగళవారం చిలిపిచెడు మండలం శీలపల్లి రైతు వేదికలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి తాసిల్దార్ సంబంధిత అధికారులతో హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైనవారందరికి రేషన్ కార్డులు ఇచ్చే వరకు ఇది కొనసాగుతుందని తెలిపారు..సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు మహాలక్ష్మి పథకం అందించి ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించి, మహిళలను కోటీశ్వరులు చేయాలన్న ప్రభుత్వ దృఢ సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఎన్నో కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేపడుతున్నదని అన్నారు. రేషన్ కార్డులలో పేర్లు నమోదు కాని వారు నమోదు చేయించుకోవాలని, రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అన్నారు. ఎవరైనా చనిపోయిన లేదా రేషన్ కార్డులలో పేర్లు తప్పుగా నమోదై ఉంటే స్వచ్ఛందంగా వారి పేర్లు తీసివేయించాలని కోరారు. నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, రేషన్ కార్డుల వల్ల అన్ని సంక్షేమ పథకాలకు అర్హులు అవుతారని, అంతేగాక సన్నబియ్యం పొందుతారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషి చేయాలని, ప్రభుత్వాలు అందించే పథకాలు లబ్ది దారులకు చేకూరాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రజాప్రతినిధులు ప్రభుత్వాధికారులు పాల్గొన్నారు

# ప్రజల ఆరోగ్యాల పరిరక్షణ బాధ్యత వైద్యాధికారులు వైద్య సిబ్బందిదే కలెక్టర్

**( మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 29 (అఖండ భూమి న్యూస్):** పోతన శెట్టిపల్లి సబ్ స్టేషన్ ద్వారా నిరంతరాయ విద్యుత్ కొల్చారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పోతంశెట్టిపల్లి సబ్ స్టేషన్ పరిశీలించిన కలెక్టర్ కుల్చారం మండలం విస్తృత తనిఖీలు నిర్వహించిన జిల్లా పాలనాధికారిలి ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు వైద్య సిబ్బంది దేనని పోతంశెట్టిపల్లి సబ్ స్టేషన్ ద్వారా నిరంతరాయ విద్యుత్ అందుతుందని కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. మంగళవారం కుల్చారం మండల కేంద్రంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పోతంశెట్టిపల్లి సబ్ స్టేషన్ను కలెక్టర్ తనిఖీ చేశారు. సీబీపీ, షుగర్, రక్తపోటు తదితర వ్యాధుల నిర్ధారణ కోసం సగటున ప్రతిరోజు ఎన్ని రక్తపరీకలు జరుపుతున్నారు, వాటి ఫలితాలను ఎలా తెలియజేస్తున్నారని ప్రశ్నించారు. రక్త పరీక్షల నిర్వహణ వివరాలతో కూడిన రికార్డులను పరిశీలించి, పలు సూచనలు చేశారు. ప్రభుత్వ బడులు, వసతి గృహాలలో విద్యార్థిని విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించే సమయంలో పిల్లల రక్త నమూనాలను సైతం సేకరించాలని, పీ.హెచ్.సీలలో పరీక్షలు జరిపి వాటి ఫలితాల ఆధారంగా అవసరమైన విద్యార్థులకు మెరుగైన చికిత్సలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, పాముకాటు మందు, ఇతర అన్ని రకాల ఔషధాలు అందుబాటులో ఉండాలని సూచించారు. వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. అనంతరం కలెక్టర్ పోతం శెట్టిపల్లి సబ్ స్టేషన్ ను పరిశీలించి సబ్టేషన్ ద్వారా విద్యుత్ సరఫరా విధానాన్ని సంబంధిత అధికారుల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నిరంతరాయ విద్యుత్ అందించడానికి పలు సూచన చేశారు ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు



# బహిర్గతం పైన ఉత్తమ్, కోమటిరెడ్డి ల అసమ్మతి



**ఆలేరు జూలై 29 (అఖండ భూమి న్యూస్):** మంగళవారం నాడు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి నీటి విడుదల, పలు నియోజకవర్గాలలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తో కలిసి జిల్లాకు చెందిన ఉత్తం కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి లో హైదరాబాదులోని బేగంపేట ఎయిర్పోర్ట్ నుండి హెలికాప్టర్లో ఉదయం 9 గంటలకు బయలుదేరాల్సి ఉంది. షెడ్యూల్ ప్రకారం 9 గంటలకే మంత్రులు లక్ష్మణ్, వెంకట్ రెడ్డిలు వచ్చారు. 10 గంటల వరకు ఉత్తంకుమార్ రెడ్డి రాకపోవడంతో తమను ఉదయం 9 గంటలకే ఏర్పాటుకు రావాలని చెప్పి, ఆ ఉత్తంకుమార్ రెడ్డి రాకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన వెంకటరెడ్డి ఎయిర్పోర్ట్ నుండిఅలిగి వెళ్లిపోయారు. దీంతో మంత్రి వెంకటరెడ్డి లేకుండానే నాగార్జునసాగర్ కు మంత్రులు ఉత్తం, లక్ష్మణులు బయలుదేరే వెళ్లారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఎదురు లేదు అని సాక్షాత్తు ముఖ్యమంత్రి ప్రకటిస్తుండగా మంత్రులలోనే సమన్వయం లేక పర్యటనలు రద్దు చేసుకోవడానికి పలువురు తప్పు పడుతున్నారు. ఇలా ఒకరిపై ఒకరు అలిగితే కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు సంభవిస్తాయోనని అనుమానం వ్యక్తం చేస్తున్నారు....

# గోవా మద్యం పట్టి వేత

కారుతో పాటు 162 మద్యం బాటిళ్ల సీజ్



**(సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 29 (అఖండ భూమి న్యూస్):** సర్పంచి ఎన్నికలు త్వరలో రానున్నాయి. ఎన్నికల్లో పోటీ చేయాలంటే మాత్రం ఇప్పటి నుంచి గ్రామస్థులను, ఓటర్లను కాకా పట్టక తప్పదు. ఈ అలోచలను మదిలో పెట్టకొని కుటుంబ సభ్యులతో గోవాకు వెళ్లారు. అక్కడ గోవా అంతటా పర్యాటించారు. కారులో వెళ్లిన కుటుంబం పెద్ద అడిసెపల్లి నల్లగొండ జిల్లాకు బయలుదేరారు. తిరుగు ప్రయాణం లో ఏకంగా 162 మద్యాం బాటిళ్లను తక్కువకు వస్తున్నాయని కొనుగోలు చేసుకొని కారులో నింపుకొని వస్తున్న సమయంలో పక్కా సమాచారం అందుకున్న డిటిఫ్ ఎస్సై హన్మంతు సింబ్బంది కలిసి జహీరాబాద్ చీరాగ్‌పల్లి ఎక్సైజ్ చెక్‌పోస్టు తనిఖీలు నిర్వహించి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న నమస్తే విలువ రూ. 1.50 లక్షల విలువ ఉంటుందని అంచనా వేశారు. మద్యాంతోపాటు కారును కూడ సీజ్ చేశారు. 112 ఫుల్ మద్యాం బాటిళ్లు ,50 బాటిళ్లు 330 ఎంఎల్ బీరు బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ లిక్కర్ కేసులో జయంత్ రెడ్డి అనే వ్యక్తి అరెస్టు చేయబడినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్కెరెక్టర్ షానవాజ్ ఖాసీం తెలిపారు . ఈ దాడిలో డీటీఎఫ్ సంగారెడ్డి టీమ్, జీహీరాబాద్ ఎక్సైజ్ స్టేస్ టీమ్, జహీరాబాద్ చెక్‌పోస్టు టీమ్ పాల్గొన్నారు. గోవా మద్యం బాటిళ్లను పట్టు కున్న టీమ్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్కెరెక్టర్ షానవాజ్ ఖాసీం, మెదక్ డిప్యూటి కమిషనర్ జె.హరి కిరణ్, ఎక్సైజ్ సూపరిండెంట్ నవీన్ చందలు అభినందించారు.


# గీత కార్మిక సంఘం నాయకుడిని పరామర్శించిన నేతలు

**చౌటుప్పల్ జూలై 29 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రానికి చెందిన కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు భకఎత్తుల లక్ష్మయ్య ఇటీవల కంటి చికిత్స చేయించుకుని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న నన్ను గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షులు మాటూరి బాలరాజు గౌడ్, రాష్ట్ర నాయకులు గాజుల ఆంజనేయులు, అంతటి అశోక్, బత్తిని బిక్షం, వృత్తి సంఘాల నాయకులు బండారు నరసింహ తదితరులు మంగళవారం నాడు లక్ష్మయ్య నివాసానికి వెళ్లి, పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకొని తిరిగి గీత కార్మికుల పక్షాన పోరాడాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు...

# అర్ధరాత్రి వరకు దుకాణాలు నడిపిస్తే జైలు శిక్ష ఖాయం

-సీఐ సత్యనారాయణ గౌడ్..

-పెర్కిట్ నివాసికి ఏడు రోజుల సాధారణ జైలు శిక్ష..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూలై 29 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నిబంధనలకు విరుద్ధంగా అర్ధరాత్రి వరకు షాపులు, హొటల్లు, పాన్ షాపులు తెరిచి ఉంచితే జైలుకెళ్లడం ఖాయమని సిఐ సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. పెర్కిట్ గ్రామానికి చెందిన షేక్ ఖలీమ్ అర్ధరాత్రి వరకు షాప్ నడిపినందుకు అతడిని ఆర్మూర్ కోర్టులో ప్రవేశపెట్టగా మెజిస్ట్రేట్ గట్టు గంగాధర్ ఏడు రోజులు సాధారణ జైలు శిక్ష విధించారని ఆయన తెలిపారు. రాత్రి 10 గంటల వరకు షాపులను మూసివేయాలని, 10 తర్వాత షాపులను తెరిచి ఉంచితే పరిణామాలు ఇలాగే ఉంటాయని సిఐ సత్యనారాయణ గౌడ్ వ్యాపారులకు సూచించారు.

# బీసీ రిజర్వేషన్ల పోరాటాన్ని ఉధృతం చేయాలి

క్యాబినెట్ నిర్ణయం...

**ఆలేరు జూలై 29 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం బీసీల అభ్యున్నతి కోసం 42 శాతం రిజర్వేషన్ల నిర్ణయాన్ని శాసనసభలో ఆమోదించి, అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నది. దేశంలో ఏ రాష్ట్రంలో తీసుకొని నిర్ణయాన్ని తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొని దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని క్యాబినెట్ నిర్ణయంలో పలువురు మంత్రులు అభిప్రాయం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లపై రాష్ట్రపతిని కలవాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఆగస్టు 6న ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఆందోళన కార్యక్రమానికి ఇండియా కూటమిలోని వివిధ రాజకీయ పార్టీల మద్దతు తీసుకొని, దేశవ్యాప్త ఉద్యమంగా మార్చేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించి, ముందుకు సాగుతుందని వివరించారు...

# రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో ప్రజలకు తీరని ఇబ్బందులు

మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్ ఆరోపణ...




**ఆలేరు జూలై 29. (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనేక విషయాలలో తీసుకున్న నిర్ణయాల వలన ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్యగౌడ్ అన్నారు. మంగళవారం నాడు హైదరాబాదులోని తెలంగాణ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాజీ మంత్రులు, తాజా మాజీ బీసీ ప్రతినిధులతో కలిసి మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను గందరగోళానికి గురి చేసేందుకు కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్లలో ఎలాంటి పొరపచ్చలు లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు....

# వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో గల స్థానిక సంస్థలను కైవసం చేసుకోవాలి

కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు దశ దిశ నిర్దేశం చేసిన మీనాక్షి నటరాజన్....





**ఆలేరు జూలై 29 (అఖండ భూమి న్యూస్):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని అన్ని స్థానాలను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కైవసం చేసుకునే విధంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం ప్రత్యేక సమావేశం రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ అధ్యక్షతన జరగగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు లోపాయి కారి ఒప్పందంతో కాంగ్రెస్ పార్టీని ప్రజలలో అప్రతిష్ట పాలు చేసేందుకు చేస్తున్న కుట్లను తిప్పి కొట్టాల్సిన ఆవశ్యకతను వివరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అనుసరించాల్సిన విధివిధానాలను సూచించారు. ఈ కార్యక్రమంలో సహ ఇంచార్జి విశ్వనాథన్, వరంగల్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్, మాజీ మేయర్ స్వర్ణ, పిసిసి ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ గౌడ్, ధర్మారావు, చిట్ల సత్యనారాయణ, దుద్దిల్ల శ్రీనివాస్, నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలు, పట్టణాల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నేతలు, తదితరులు పాల్గొన్నారు....

# అప్గ్రేడ్ చేసిన పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను ప్రస్తుతం జరుగుతున్న ప్రమోషన్ల ద్వారానే భర్తీ చేయాలి

పి.ఆర్.టి.యు ఆధ్వర్యంలో డీఈవోకు వినతిపత్రం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 29 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా విద్యాధికారి ఎస్. రాజు, జీఈసీఓ సుకన్యకు పి.ఆర్.టి.యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పలు అంశాలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు అంబీర్ మనోహర్ రావు, ప్రధాన కార్యదర్శి జనపాల లక్ష్మీరాజం నేతృత్వంలో డీఈవోను కలిసి ఉపాధ్యాయులు పడుతున్న పలు ఇబ్బందులపై తెలియజేయడం జరిగిందన్నారు. ఆ వినతిలో ప్రధానంగా రెండు అంశాలను ప్రస్తావించారు. అప్గ్రేడ్ చేసిన పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను ప్రస్తుతం జరుగుతున్న ప్రమోషన్ల ద్వారానే భర్తీ చేయాలని, విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్న పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కేజీబీవీల్లో నైట్ డ్యూటీ చేసిన మహిళా ఉపాధ్యాయినీలకు ఉదయం పూట పనివేళ మినహాయింపు ఇవ్వాలని కోరారు. కుటుంబాలకు దూరంగా, ఎక్కువసేపు విధుల్లో నిమగ్నమవుతున్న నేపథ్యంలో మానవతా దృష్టితో ఈ నిర్ణయం అవసరమని పి.ఆర్.టి.యు, నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు సంజీవులు సహా పలువురు పాల్గొన్నారు.

# జాతీయ ఓబీసీ మహాసభ గోడప్రతులను ఆవిష్కరించిన సీతక్క, షబ్బీర్ అలీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 29 (అఖండ భూమి న్యూస్):** బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు మాట్లాడుతూ వచ్చే నెల ఆగస్ట్ 7న గోవా రాష్ట్రంలోని శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఇండోర్ స్టేడియంలో అఖిల భారత జాతీయ ఓబీసీ మహాసభ జరుగనుందని, వాటికి సంబంధించిన గోడప్రతులను రాష్ట్ర పంచాయితీరాజ్, మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సీతక్క , ఎస్సీ,ఎస్టీ,ఓబీసీ,మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మొదటిసారి మండల కమీషన్ సిఫార్సులైన ఓబీసీ లకు ఉద్యోగ రంగంలో 27 శాతం రిజర్వేషన్ల్ అమలు చేస్తున్నట్లు మాజీ ప్రధాని పీవీ సింగ్ ప్రకటించిన ఆగస్ట్ 7 రోజున గోవా రాష్ట్రంలో 10వ ఓబీసీ మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు 29 రాష్ట్రాల నుండి పది వేల ఓబీసీ ప్రతినిధులు హాజరువుతున్నారన్నారు. జిల్లా నుండి పెద్ద ఎత్తున బీసీ ప్రజలు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివరాములు, యువజన సంఘం అధ్యక్షుడు ఐరెని సందీప్, ప్రధాన కార్యదర్శి కొడకల గోవర్ధన్ ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు హాఫీజ్, మాజీ జెడ్పీటీసీ కొత్తపల్లి మల్లన్న, అబ్రబోయిన రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

బుధవారం 30-07-2025

## 32 సంవత్సరాలుగా ఉచితంగా ఆవు పాలు పంపిణీ





-ఖాందేశ్ కుటుంబం ఆధ్వర్యంలో

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూలై 29 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ప్రముఖ న్యాయవాది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఖాందేశ్ శ్రీనివాస్ తండ్రి కీ,, శే,, ఖాందేశ్ రామయ్య 35 సంవత్సరాల క్రితం నాగుల పంచమి రోజు ఉచితంగా ఆవుపాలను పంపిణీ చేసేవారు. అనవాయతీ తప్పకూడదని మాతృమూర్తి ఖాందేశ్ గంగుబాయి ఆధ్వర్యంలో జిరాయత్ నగర్ లో నాగుల పంచమి రోజు గత 32 సంవత్సరాల నుంచి ఉచితంగా ఆవుపాలును పంపిణీ చేస్తున్నారు. కుటుంబ సభ్యులు మాజీ కౌన్సిలర్ సంగీత ఖాందేశ్ భాగస్వాములై ఆవుపాలను పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. నాగుల పంచమి రోజు ఆవుపాలు ఉచితంగా పంపిణీ చేయడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. సంగీత ఖాందేశ్ వెంకటేశ్వర కాలనీలో ఉన్న పుట్టలో ఆవు పాలను పోసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు ఖాందేశ్ సత్యం, నరేందర్, సురేష్, ఆదిత్య, వెంకట వైభవ్, నాగలత తదితరులు ఉన్నారు.

## ఉత్తమ పాఠశాల గా తీర్చిదిద్దడం అభినందనీయం

ప్రభుత్వ విప్ బీర్ల...




**ఆలేరు జూలై 29 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోకెల్లా ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్దిన అధ్యాపకులను ఆదర్శంగా తీసుకొని, మరిన్ని పాఠశాలలు ముందుకు రావాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. మంగళవారం నాడు పీఎం శ్రీ పథకంలో భాగంగా ఆలేరు పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎంపిక అవడం సందర్భంగా నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రస్తుత కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్న అధ్యాపకులను ఆయన అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పాఠశాలలు ఎంపిక అయ్యేందుకు ప్రభుత్వం సహకరిస్తుందని హామీ ఇచ్చారు. ఈ ససందర్భంగాపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల, అధ్యాపక దాన్ని ఆయన శాలువాలతో సన్మానించారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు కొంద్రాజ్ వెంకటేశ్వరరాజు, పట్టణ అధ్యక్షులు ఎంఏ ఏజాజ్, తాజా మాజీ ఎంపీటీసీల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆరే ప్రశాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు...

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఎల్లంల



**మోటకొండూర్ జూలై 29 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని కాటేపల్లి గ్రామానికి చెందిన కోనూరు అమరేందర్ కుమారుడు దుర్గాప్రసాద్ ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, వైయస్సార్ ఫౌండేషన్ అధినేత ఎల్లంల సంజీవరెడ్డి మంగళవారం నాడు దుర్గాప్రసాద్ నివాసానికి వెళ్లి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పడమటి రామ్ రెడ్డి, మోట కొండూరు మండల సీనియర్ నాయకులు గంధమల్ల నరసింహ, పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్, మహేష్ కుమార్ గౌడ్, మాధవి బాబు, ఎమ్మెస్ కృష్ణ, పచ్చిమట్ల రాజు గౌడ్, గంధమల్ల శ్రీను, వల్లాల వెంకటేష్, నాగరాజు, ఇమ్మడి నవీన్, మృతుడి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు...

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 29 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా బీబీపేట మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. బిబిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలానికి సంబంధించిన మాందాపూర్, కోనాపూర్, బిబిపేట్ గ్రామస్తులకు చెందిన %జవీ=ఖీ% చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ ప్రతినిధులతో ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ సమావేశం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 29 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి ,నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ సమావేశం లో ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మీనాక్షి నటరాజ్యం తో పాటు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథ్ లు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నిజాంబాద్ జిల్లా ఇన్చార్జ్ అజ్మతుల్లా హుస్సేన్, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ బండి రమేష్, ఉప్పల శ్రీనివాస్, యాదయ్య, డిసిసి కామారెడ్డి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావు, మానాల మోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరు వెంకట్, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు, నరేష్ నాయక్ లు పాల్గొన్నారు

## నాగులచవితి సందర్భంగా ఆవుపాల పంపిణీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 29 (అఖండ భూమి న్యూస్):** నాగులచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని రాజంపేట మండల కేంద్రంలోని శ్రీ పెద్దమ్మ దేవస్థానంలో మంగళవారం బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఆవుపాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమంలో (ఆర్ఎస్ఎస్) కార్యకర్తలు సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా హిందూ సంప్రదాయాలను కొనసాగించడంలో ఇలాంటి ఆచారాలు ఎంతో ప్రాముఖ్యమైందని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. ప్రజలకు నాగులచవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇట్టం చిన్న సిద్ధిరాములు, కోతి గంగాధర్, వేణు తదితరులు పాల్గొని ఆవుపాల పంపిణీ చేశారు. పాలను స్వీకరించిన భక్తులు బజరంగ్ దళ్ కార్యకర్తల సేవాభావాన్ని కొనియాడారు.

## ఫేస్ గుర్తింపు ద్వారా చేయూత పింఛన్ల పంపిణీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 29 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా రాజంపేట మండల కేంద్రంలోని తపాలా కార్యాలయాన్ని కామారెడ్డి జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ శోభారాణి మంగళవారం పరిశీలించారు. అడ్వాన్స్ తపాలా సాంకేతికత ద్వారా వేలిముద్రకు బదులుగా ముఖ గుర్తింపు విధానాన్ని వినియోగించి చేయూత పింఛన్ల పంపిణీ చేపట్టారు. లబ్ధిదారులకు ఆధునిక సాంకేతికత ద్వారా వేగంగా, ఖచ్చితంగా సేవలు అందించేందుకు ఈ విధానం ప్రారంభించినట్టు అధికారులు తెలిపారు. ఇది సులభతర సేవల వైపుగా ఓ ముందడుగని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శీఘ్ర తపాలా కేంద్రాధికారి మురళి గౌడ్, శాఖాధికారి వెంకట్రామిరెడ్డి, సిబ్బంది రాము, రవి పాల్గొన్నారు. పింఛన్ పొందిన లబ్ధిదారులు ఈ కొత్త విధానంపై సంతృప్తి వ్యక్తం చేశారు.

# మెదక్ జిల్లాలో సమాచార హక్కు చట్టం పటిష్టంగా అమలు చేయడంలో జిల్లా కలెక్టర్ తీసుకుంటున్న చొరవ అభినందనీయం

**(మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 29 (అఖండ భూమి న్యూస్):** మెదక్ జిల్లాలో సమాచార హక్కు చట్టం పటిష్టంగా అమలు చేయడంలో జిల్లా కలెక్టర్ తీసుకుంటున్న చొరవ అభినందనీయం రాష్ట్ర ముఖ్య సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి కితాబు. ప్రజలకు పారదర్శకత జవాబుదారీతనం తో కూడిన చట్టంలో నిబంధనలకు లోబడి ఖచ్చితమైన సమాచారం అందించి ప్రజలకు ప్రభుత్వానికి పౌర సమాచార అధికారులు వారధిగా నిలవాలి. పౌర సమాచార అధికారుల అవగాహన సదస్సులో రాష్ట్ర ముఖ్య సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి అధికారులకు సూచన. మంగళవారం మెదక్ జిల్లా సమాచార హక్కు చట్టం కమిషనర్లు పర్యటన నేపథ్యంలో సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో పౌర సమాచార అధికారులతో ఆర్టిఐ యాక్ట్ అమలు చేయు విధి విధానాలపై క్షుణ్ణంగా పౌర సమాచార అధికారులకు చట్ట నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. మెదక్ జిల్లాకు చేరుకున్న రాష్ట్ర ముఖ్య పౌర సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ఇతర కమిషనర్లు. పీవీ శ్రీనివాస్ , బోరెడ్డి ,అయోధ్య రెడ్డి, మోసిన్ పర్వీన్, వైష్ణవి మేర్ల, దేశాల భూపాల్ రాష్ట్ర ముఖ్య పౌర సమాచార కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి కు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పూల బొకేతో స్వాగతం పలికారు, అనంతరం చంద్రశేఖర్ రెడ్డి పోలీస్ గౌరవ వందన స్వీకరించి, వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. తదుపరి ప్రజావాణి హాలులో పౌర సమాచార అధికారులకు అవగాహన సదస్సుకు ఇతర కమిషనర్లతో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఐ కమిషనర్లుగా బాధ్యతలు చేపట్టి మొదటిగా మెదక్ జిల్లాకు రావడం జరిగిందని సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు ఏర్పాటు చేయడానికి జిల్లా కలెక్టర్ శాఖల అధికారులు చూపించిన చొరవ హర్షించదగ్గ విషయం అన్నారు మెదక్ జిల్లాలో ఆర్టిఐ యాక్ట్ సమర్థవంతంగా అమలవుతుందన్నారు. సమాచార హక్కు చట్టంపై పౌర సమాచార అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ పథకాల అమలు ,నిధుల వినియోగం ,అవినీతి నిర్మూలనే లక్ష్యంగా సమాచార హక్కు చట్టం అమలులోకి వచ్చిందని తెలిపారు. సెక్షన్లు, సబ్ సెక్షన్లపై క్షుణ్ణంగా చదివి పౌర సమాచార అధికారులు సమగ్ర అవగాహన పెంపొందించుకోవాల్సిన ఉందన్నారు రాష్ట్రంలో ఉన్న29 ప్రభుత్వ శాఖలలో 15 శాఖలలో ఏం కేసులు లేకపోవడం హర్షించ దగ్గ విషయంగా పేర్కొన్నారు. 136 దేశాలలో ఆర్ టి ఐ యాక్ట్ అమలులో ఉందన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రజలకు జవాబుదారుతనం ఎంత అవసరమో పారదర్శకత అంతే అవసరమని ఆర్టి.ఐ యాక్ట్ ద్వారా పూర్తి సమాచారం అందించినప్పుడు మాత్రమే జవాబుదారితనం పారదర్శకత సార్థకత స్థాయికి వెళ్తాయని చెప్పారు. గత పది సంవత్సరాల కాలంలో సమాచార కమిషన్ అందుబాటులో ఉంచకపోవడం వల్ల రాష్ట్రంలో 18 వేల కేసులు సమాచార హక్కు చట్టం కమిషన్ దగ్గర పెండింగ్లో ఉన్నాయ ని తెలిపారు ప్రజలు సమాచారం కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో సమాచారం అందజేయాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయాల వద్ద సిటిజన్ షాట్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు.సహేతుక కారణాలు చూపించకుండా ఆర్టిఐ అక్ట్ దరఖాస్తులను తిరస్కరించకూడదని చెప్పారు.సమాచార హక్కు చట్టం అందుబాటులో ఉంది కాబట్టి అందరూ బాధ్యతగా తీసుకొని వీలైనంత తొందరగా సమాచారం ప్రజలకు అందించాలన్నారు రాబోవు ఆగస్టు నెలలో పెండింగ్లో ఉన్న కేసులను పూర్తిగా పరిష్కరించి కొత్త దరఖాస్తులు ద్వారా ముందుకు వెళ్ళబోతున్నామని చెప్పారు రెండు నెలల్లో 30 శాఖల కేసులకు పూర్తిగా పరిష్కరించి జీరో కేసులు ఉండే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. 11 జిల్లాలను ఎంపిక చేసుకుని సమాచార హక్కు చట్టం ద్వారా పౌర సమాచార అధికారులకు అవగాహన పెంపొందించి చట్టంలోని సెక్షన్లు, పూర్తిగా వివరిస్తున్నామన్నారు ద్వారా కేసులను పూర్తిగా పరిష్కరించవచ్చన్నారు. అందరికీ సమాచారం అందించేందుకు ముందుకు రావాలన్నారు 22 జిల్లాల్లో 17 శాఖలు వచ్చే మార్చి లోపు అన్ని కేసులకు పరిష్కార మార్గాలు చూపి సమాచారం అందించే విధంగా చూస్తామన్నారు. మరుగున పడిన వ్యవస్థను నూతన ఉత్సాహంతో ముందుకు తీసుకువచ్చి ప్రజలకు జవాబు దారి తనం పెంచడంలో అవగాహన సదస్సు ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలయ్యే విధంగా అధికారులకు పలు ఆదేశాలిస్తూ సమావేశాలు నిర్వహిస్తూ శాఖల పూర్తి నిబంధనలను అనుసరిస్తూ ప్రజలు ఎటువంటి పరిస్థితుల్లోనైనా సమాచారం కావాలని దరఖాస్తు చేసుకున్నప్పుడు నిబంధనలకు లోబడి సమాచారం అందించే విధంగా ఆదేశాలు జారీ చేస్తున్నామని వివరించారు. అంతకుముందు మిగతా పౌర సమాచార కమిషనర్లు సమాచార హక్కు చట్టంపై నియమ నిబంధనలను పౌర సమాచార అధికారులకు సుదీర్ఘంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ మహేందర్, ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ జయచంద్రారెడ్డి, జిల్లాలోని వివిధ శాఖల పౌర సమాచార అధికారులు, పోలీస్ యంత్రాంగం, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.


## వడపర్తిలో వ్యక్తి దారుణ హత్య...



**భువనగిరి జూలై 29 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని వనపర్తి గ్రామంలో మంగళవారం సాయంత్రం తోటకూరి భాను అనే వ్యక్తిని వనపర్తి గ్రామానికి చెందిన కొంతమంది (వరుసకు సోదరులు) గొడ్డలితో నరకడంతో సికింద్రాబాద్లోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతూ చనిపోయారు. భూమికి సంబంధించిన గొడవలు ఉండడంతో మంగళవారం కావాలని పంచాయతీ పెట్టుకొని మృతుని అన్న మల్లయ్య పై తోటకూరి మల్లేష్ మరికొంతమందితో కలిసి గొడవకు దిగగా తోటకూరి బాలయ్య కుమారుడు అజయ్ మృతుడిని ద్విచక్ర వాహనంపై పంచాయతీ స్థలానికి తీసుకువచ్చారు. పక్కా ప్రణాళికతో మల్లేష్ తన మాతృమూర్తి శంకరమ్మతో గొడ్డలి తప్పించుకొని, వెనక నుండి వచ్చి, గొడవతో ఎలాంటి సంబంధం లేని భానుపై దాడి చేయడంతో ఆయనను హైదరాబాదులోని యశోద హాస్పిటల్ నుంచి చికిత్స అందించారు. చికిత్స పొందుతూ మరణించినట్లు బంధువులు తెలిపారు. అను మృతికి కారణం అయిన తోటకూరి మల్లేశం, సరమంద, బాలయ్య, అజయ్, శంకరమ్మ పై చట్టపరమైన చర్యలుమృతుని కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. మృతునికి భారీ శ్రీలత, ఇద్దరు కుమారులు అనిల్ కుమార్, కన్నయ్యలు ఉన్నట్లు స్థానికులు తెలిపారు...

## నేడు జరిగే సమావేశానికి గులాబీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలి


ప్రభాకర్ రెడ్డి పిలుపు...



**ఆలేరు జూలై 29 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలంలోని పాతమట్ల గ్రామంలో గల లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటలకు నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశానికి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఖాదర్ కిషోర్ కుమార్లు హాజరవుతారని చెప్పారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు, కార్యదర్శులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పెద్ద సంఖ్యల హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు....

## అభివృద్ధి శంకుస్థాపన పనులకు రండి..ఇంచార్జ్ మంత్రి

-ఆహ్వానించిన ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూలై 29 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశానికి మొదటిసారిగా వచ్చిన జిల్లాకు వచ్చిన జిల్లా ఇంచార్జ్ మంత్రి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామ నీటి సరఫరా, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ను ఆర్మూర్ బిజెపి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆహ్వానించారు. ఆర్మూర్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు రావాలని కోరారు. అనంతరం సమీక్షలో మాట్లాడుతూ నియోజకవర్గంలో దీర్ఘకాలిక పెండింగ్ పనులకు కాంట్రాక్టర్లు రాక పనులు ముందుకు సాగడం లేదని ప్రభుత్వం చొరవ తీసుకొని పనులు చేయించాలని మంత్రి సీతక్కను కోరారు.

## ఘనంగా తాజా మాజీ సర్పంచ్ జన్మదిన వేడుకలు



**ఆలేరు జూలై 29 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామ తాజా మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ నాయకులు ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ యాదవ్, విద్యార్థి విభాగం నాయకులు మామిడాల భానుచందర్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

# కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి కుమారుడు కేజేఆర్ జయరామిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆశా వర్కర్లకు చీరలు పంపిణీ

**(పటాన్చెరు మండల ప్రతినిధి జూలై 29 (అఖండ భూమి న్యూస్):** బొల్లారం మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు బిజెపి నాయకుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి కుమారుడు (జూనియర్) కొత్వాల్ జయరాం రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సమాజ శ్రేయస్సు తమ శ్రేయస్సు గా భావించి అహర్నిశలు కష్టపడుతున్నటువంటి ఆశ వర్కులకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఎప్పుడు ప్రజల కోసం పగలు రాత్రి తేడా లేకుండా ఎవరికి ఏ ఇబ్బంది కలిగి ఉన్న ఆశ వర్కర్లు వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య విషయాలను చూడడం సమాజ శ్రేయస్సు కోసం కష్టపడే ఆశ వర్కర్లకు మా కుమారుడు పుట్టినరోజు సందర్భంగా చీరలు ఇవ్వడం చాలా సంతోషంగా భావిస్తున్నానని కేజెఆర్ ఆనంద్ కృష్ణా రెడ్డి అన్నారు. అలాగే బొల్లారంలోని చర్చి బస్తిలో ఉండే మనెమ్మ కుమారుడు రవి 30 సంవత్సరాలు లివర్ ప్రాబ్లం తో బాధపడుతున్న రవి తల్లి మన్నెమ్మ ఆనంద్ కృష్ణారెడ్డి



గారికి వచ్చి నా కొడుకుకు లివర్ ప్రాబ్లం ఉంది సార్ నేను పెన్షన్ తోనే జీవనం సాగిస్తున్నాను నాకు ఏదైనా సహాయం చేయమని కోరగా ఆనంద్ కృష్ణారెడ్డి వెంటనే స్పందించి తన ఇంటికి వెళ్లి






మూడు నెలల సరిపోయే నిత్యవసర సరుకులు మరియు ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలు ఇచ్చి బాధపడకమ్మా ఒక కొడుకులా నేను నీకు అండగా ఉంటాను ఏ అర్ధరాత్రి ఇబ్బంది కలిగిన వెంటనే నాకు ఫోన్ చేయమని చెప్పి రావడం జరిగింది. మన్నెమ్మ సంతోషంతో నువ్వు నీ పిల్లలు చల్లగా ఉండాలి బిడ్డ అని తన చల్లని చేతులతో ఆనంద్ కృష్ణారెడ్డిని మరియు వారి కుటుంబాన్ని దీవించడం జరిగింది.

# అందోల్ లో మీనాక్షి నటరాజన్ గారి పర్యటన ను విజయవంతం చేయాలి





**(అందోల్ మండల్ ప్రతినిధి జూలై 29 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి . సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి. మీనాక్షి నటరాజన్ గారు చేపట్టిన పాదయాత్ర లో స్వచ్ఛందంగా కార్యకర్తలు వేలాది గా పాల్గొనాలి. అందోల్ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో మంత్రి దామోదర్ రాజనరసింహ వెల్లడించారు . ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆగస్టు 1న సాయంత్రం 5 గంటలకు అందోల్ నియోజక వర్గంలో చేపట్టిన పాదయాత్ర తో పాటు ఆగస్టు 2న జరిగే శ్రమదానం , పార్టీ కార్యకర్తల తో సమావేశం ను విజయవంతం చేయటానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి అధ్యక్షతన సంగారెడ్డి లోని తన నివాసం లో నియోజక వర్గ స్థాయి ముఖ్య కార్యకర్తలతో ఆత్మీయ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో కాంగ్రెస్ పార్టీ లో ఉన్న అన్ని విభాగాల శ్రేణులు స్వచ్ఛందంగా వేలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి పార్టీ ముఖ్య నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా కార్యకర్తలు కృషి చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ కోరారు. ఈ ఆత్మీయ సమన్వయ సమావేశంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంజయ్య , అందోల్ నియోజక వర్గం లోని కాంగ్రెస్ పార్టీ 9 మండలాల అధ్యక్షులు , ఆత్మ కమిటీ ల అధ్యక్షులు , మార్కెట్ కమిటీ చైర్మన్ లు , మాజీ జడ్పీటీసీ లు . మాజీ ఎంపీపీ లు , మాజీ సర్పంచ్ లు , మాజీ ఎంపీటీసీ లు , మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ గ్రామాల అధ్యక్షులు, యూత్ విభాగం నియోజక వర్గ ముఖ్య నేతలు , పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు .

# కూటమి ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమం సాధ్యం

**తెలుగుదేశం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు**



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 29 (అఖండ భూమి న్యూస్):** పాడేరు నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ఆదేశాల మేరకు డోర్ టు డోర్ నిర్వహిచడం జరిగింది కూటమి ప్రభుత్వంతోనే పేద ప్రజల సంక్షేమం సాధ్యమవుతుందని తెలుగుదేశం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబుపేర్కొన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే అభివృద్ధి జరిగిందని ఇప్పుడు కూడా కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం- అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కొయ్యూరు మండలం చిడిపాలెం పంచాయితి సింగవరం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంగళవారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేసిన మేలుని వివరించారు. ప్రతి ఇంట్లోనూ ఏదో ఒక సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందారనే విషయాన్ని వివరించి వారికి సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు బోనంగి సత్యవతి.గ్రామ కమిటీ అధ్యక్షుడు నౌ0డ్రు శ్రీను యూనిట్ ఇంచార్జి లోతా సింహాచలం.డౌనూరు గ్రామ కమిటీ అధ్యక్షులు గోలి దేవి. బూత్ ఇంచార్జి పాంగి భీమరాజు.

అఖండ భూమి

బుధవారం 30-07-2025

# ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది

## మంత్రులు, ప్రభుత్వ విప్ ల వెల్లడి...





**ఆలేరు జూలై 29 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథంలోని ప్రజా ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తుందని జిల్లా ఇంచార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్, మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యలు అన్నారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని దినేష్ గార్డెన్లో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ తన అవగాహన లోపంతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని ఆరోపించారు. మిగులు బడ్జెట్ తో ఏర్పడిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా తీర్చిదిద్దారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన అనేక హామీలను తుంగలో తొక్కి, ఎన్నికల సమయంలో కొత్త కొత్త సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతూ, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమే లక్ష్యంగా గత ప్రభుత్వం పాలన కొనసాగిందని వివరించారు. అప్పుల రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనదైన శైలిలో అభివృద్ధి బాట పట్టిస్తూ, సంక్షేమ పథకాలను యధావిధిగా అమలు చేస్తూ, ఇవ్వని హామీలను కూడా నెరవేరుస్తూ దేశంలోనే నిజమైన ప్రజాపాలన అందిస్తుందని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా రూపొందించి, అమలు చేయడాన్ని రాష్ట్ర ప్రజలు ఆస్వాదించడాన్ని జీర్ణించుకోలేని ప్రతిపక్ష పార్టీలు నిరంతరం పేపర్ పులుల ఆరోపణలు చేస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎవరు ఎన్ని ఆటంకాలు సృష్టించిన, అడ్డుపడిన ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని హామీ ఇచ్చారు. యావత్ భారతదేశం గర్వపడేలా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమం కొనసాగిందని అన్నారు. ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా, ఇవ్వకుండా నిజమైన లబ్ధిదారులకు అందిస్తూ, ప్రజల మన్ననలు పొందుతూ, ప్రజల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రజా ప్రభుత్వం తీరును యావత్ భారతదేశం ఆదర్శంగా తీసుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, ఆలేరు తాజా మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్, యాదగిరిగుట్ట తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ్రాజ్ వెంకటేశ్వరరాజు, పట్టణ అధ్యక్షులు ఎంఎ ఏజాజ్, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పాము అనిత, యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంగ సత్యనారాయణ, వివిధ మండలాల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# వేముల ప్రశాంత్ రెడ్డి ఇంటిపై

### ఇటీవల వేల్పూర్ సంఘటనలో బనాయించిన అక్రమ కేసుల్లో బెయిల్ మంజూరైన %దీ=ూ% కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల



**బాల్కొండ నియోజకవర్గం జూలై 29 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలంలో ఇటీవల జరిగిన వేల్పూర్ ప్రశాంత్ రెడ్డి బాల్కొండ శాసనసభ్యుడు నివాసంలో జరిగిన సంఘటనలో కాంగ్రెస్ ప్రభుత్వం మా %దీ=ూ% పార్టీ కార్యకర్తలపై అక్రమంగా హత్యాయత్నం కేసులు పెట్టినా హై కోర్టు ఈ కేసులన్నీ అక్రమం అని స్పష్టం చేస్తూ కార్యకర్తలందరికి బెయిల్ మంజూరు చేసింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ అక్రమ కేసులు ఎదుర్కొని బెయిల్ మంజూరైన కార్యకర్తలను మహేష్, నితీష్,లాల,రహమాన్,గంగాధర్ గౌడ్ లను వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి మనోధైర్యం కల్పించారు,కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. కొందరు నాయకులు కావాలని ఈ గొడవ చేయించారని ఆరోపించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల మాట్లాడుతూ. నా నివాసం వేల్పూర్ గ్రామానికి వచ్చి కాంగ్రెస్ పార్టీ నాయకుడు నంగి దేవేందర్ రెడ్డి అనే కాంగ్రెస్ నాయకుడు మహబూబ్ నగర్ ప్రాంత వాసి,అక్కడ నుండి వేల్పూర్‌లో నా ఇంటి లోపలికి వచ్చి దాడికి దిగాడు. దాడి చేయడానికి వచ్చిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయకుండా, ఆ దాడిని అడ్డుకునే క్రమంలో జరిగిన చిన్న తోపులాటను కేంద్రంగా తీసుకుని రేవంత్ రెడ్డి,పోలీసులు మా కార్యకర్తల మీదే అక్రమంగ హత్యయత్నం కేసులు పెట్టడం శోచనీయం. తెలంగాణ రాష్ట్రంలోదీనిని ప్రజా పాలన అంటారా..ప్రజల పక్షాన హామీల అమలు కోసం ప్రశ్నించిన వారిపై రేవంత్ రెడ్డి చేస్తున్న కక్షసాధింపు చర్యలని స్పష్టమవుతోంది. ఒక ఎమ్మెల్యేగా నేను ప్రభుత్వానికి ప్రశ్నించడం తప్పకాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలు అమలు చేసేంత వరకు %– % ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటాం. కాంగ్రెస్ ప్రభుత్వం మా కార్యకర్తలపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, వాటిని మేము న్యాయవ్యవస్థలో ధైర్యంగా ఎదుర్కొంటాం. న్యాయస్థానాలపై మా పూర్తి నమ్మకం,విశ్వాసం ఉంది. రాష్ట్రంలో పోలీసులు ఇకనైనా రేవంత్ రెడ్డికి ,కాంగ్రెస్ పార్టీకి చుట్టంలా కాకుండా చట్టానికి లోబడి పని చేయాలి.లేకుంటే అటువంటి పోలీస్ లు భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమానికి అపూర్వ స్పందన..

### చంద్రన్న పాలనలో ప్రతి ఇంట్లో ఆనందాల వెలుగులు..

### ఏడాది పాలనపై అడుగడుగునా ప్రజల ఆనందోత్సాహం..

### మల్లవరంలో సుపరిపాలన తొలి అడుగు రచ్చబండ కార్యక్రమంలోఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**తూర్పుగోదావరి జిల్లా గోకవరం జూలై 29 (అఖండ భూమి న్యూస్):** కూటమి ప్రభుత్వ పాలన పై ప్రజల్లో ఉన్న నమ్మకానికి నిదర్శనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సుపరపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం జగ్గంపేట నియోజకవర్గం గోకవరం మండలం మల్లవరం గ్రామంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పాల్గొన్నారు. ముందుగాగ్రామంలోని ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ చేయవలసిన కార్యక్రమాలను తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం మహా న్యూస్ వారు నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలువురు మాట్లాడుతూ మల్లవరం గ్రామానికి అన్ని రకాలుగా అభివృద్ధి చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ముఖ్యమంత్రి చంద్రబాబులకు రుణపడి ఉంటామని ప్రతి ఇంట్లో కూడా వాళ్ళ ఇద్దరి ఫోటోలు పెట్టుకోవాలని అన్నారు. ముఖ్యంగా త్రాగునీరు అందించే ఏర్పాట్లు చేయాలని పశువుల ఆసుపత్రి ఈ గ్రామంలో ఏర్పాటు చేయాలి అన్నారు. విద్యుత్తు సమస్యను పరిష్కరించాలని, డ్రైనేజీ లు నిర్మించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ఎలక్ట్రికల్ ఏఈ కి విద్యుత్ సమస్య పది రోజుల్లోనే పరిష్కరించాలని ఆదేశించారు. సంవత్సర కాలంలో మంచినీటి సమస్య పూర్తిస్థాయిలో పరిష్కరిస్తానని జలజీవన్ మిషన్ ద్వారా శుద్ధి చేసిన మంచినీరు అందిస్తానని అన్నారు. ప్రతి సమస్యను అక్కడ ఉన్న అధికారులకు ఆదేశించి పరిష్కరించాలన్నారు. గ్రామంలో మూడు కోట్ల యాభై లక్షలు రూపాయలతో అభివృద్ధి చేయడమే కాకుండా 130 కోట్ల రూపాయలతో మల్లవరం ఎత్తిపోతల పథకాన్ని తీసుకొచ్చి 17% పనులు పూర్తి చేయడం జరిగిందని తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వం ఆ ప్రాజెక్టు నిర్వీర్యం చేసిందని భూపతిపాలెం గురుకుల పాఠశాల ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్ గా తయారు చేస్తానని తను నాలుగుసార్లు ఎమ్మెల్యేగా నాలుగు ఇరిగేషన్ ప్రాజెక్టులు తీసుకొచ్చి మెట్ట ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, అడపా భరత్ బాబు, ఉంగరాల రాము, కన్నబాబు, పోతుల మోహనరావు, మారిశెట్టి భద్రం, సర్పంచ్ విడుదల లక్ష్మి అర్జున్ రావు, ఎంపీటీసీ మరిసే అరుణ అప్పారావు, సత్యం రాజా, గొర్రెపల్లి శ్రీను, జీవి నాయుడు, పంచాయతీ పాలకవర్గం టిడిపి కార్యకర్తలు, మల్లవరం గ్రామ మహిళలు ప్రజలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కలిగిరి మోడల్ స్కూల్, బెస్ట్ పీఎం శ్రీ పాఠశాలగా ఎంపిక..!

### పి యం శ్రీ పాఠశాల శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!

### నూతన జాతీయ విద్యా విధానమే పీఎం శ్రీ పాఠశాలల లక్ష్యం..!

### ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్..!




**కలిగిరి జూలై 29 (అఖండ భూమి న్యూస్):** కలిగిరి మండల కేంద్రంలోని మోడల్ హైస్కూల్ బెస్ట్ పి యం శ్రీ పాఠశాలగా ఎంపిక చేశారు. ఇప్పటివరకు ఎంతోమందికి విద్యాబుద్ధులు నేర్పించి, జాతీయస్థాయిలో గుర్తింపు పొందిన మోడల్ స్కూల్ ను బెస్ట్ పి ఎం శ్రీ స్కూల్ కింద మార్చడం పట్ల, హర్షం వ్యక్తం చేస్తూ, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మంగళవారం కలిగిరి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో ముందుగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ గారికి విద్యార్థులు అధ్యాపకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, పీఎం శ్రీ పాఠశాలలో అంటే ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పథకంలో భాగంగా ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. ఈ పథకం కింద ఏర్పాటు చేసిన పాఠశాలలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్థానిక సంస్థలు, కేంద్రీయ విద్యాలయ సంఘటన మరియు నవోదయ విద్యాలయ సమితి పర్యవేక్షణలో నిర్వహించడం జరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా 14,500 స్కూల్ లను ఏర్పాటు చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ నుండి 623 పాఠశాలలో ఎంపిక అయ్యాయి అన్నారు. ఈ పాఠశాలల లక్ష్యం నాణ్యమైన విద్యను అందించడం మరియు వారిలో అభివృద్ధిని పెంపొందించడం, నూతన జాతీయ విద్యా విధానం అందించడం, అన్ని వనరులను సమకూర్చడం, సురక్షితమైన మరియు ఉత్తేజపరిచే అభ్యాస వాతావరణాన్ని కలిగించడం వీటి లక్ష్యమన్నారు. నియోజకవర్గంలో మొత్తం నాలుగు మోడల్ స్కూల్ ఉండగా కలిగిరి మోడల్ స్కూల్ బెస్ట్ పి ఎం శ్రీ పాఠశాలగా ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఇందుకు కృషి చేసిన అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, రావుల కొల్లు సర్పంచ్ పీవీ నాయుడు, కాకి మహేష్, మధు మోహన్ రెడ్డి, సర్పంచ్ వెంకటసుబ్బయ్య, చీమల తాతయ్య, బి శ్రీనివాసరావు, ఇతర నాయకులు, అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# పీ-4 నుండి ఉపాధ్యాయులను మినహాయించండి

# ఎస్ టి యు రాష్ట్ర పురపాలక కన్వీనర్ జి.వీరచంద్ర యాదవ్



**జూలై 29 (అఖండ భూమి న్యూస్):** పేదలను పైకి తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రారంభించిన 'పీ-4' పథకం నుండి ఉపాధ్యాయులను మినహాయించాలని ఎస్ టి యు రాష్ట్ర పురపాలక కన్వీనర్ జి.వీరచంద్ర యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గుర్తించిన పేద కుటుంబాలను బంగారు కుటుంబాలని పేరు పెడుతూ ఆ కుటుంబాలను సంపన్న వర్గాల వారు దత్తత తీసుకొని వారికి ఆర్థిక తోడ్పాటు అందిస్తూ, పిల్లల చదువులు, వాటికయ్యే ఖర్చులు, కుటుంబ పోషణ అందిస్తూ మార్గదర్శకులుగా ఉండాలని ఇందులో ఉపాధ్యాయులు కూడా భాగస్వాములుగా నమోదు చేసుకోవాలనడం అన్యాయం అన్నారు. ప్రతి ప్రధానోపాధ్యాయుడు ఐదు కుటుంబాలను, ప్రతి ఉపాధ్యాయుడు రెండు కుటుంబాలను దత్తత తీసుకొని మార్గదర్శకులుగా నమోదు చేసుకోవాలని బలవంతం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ పథకం ఉద్యోగులకు ఐచ్చికం చేయాలి తప్ప బలవంతంగా రుద్ద కూడదని పేర్కొన్నారు. సంపన్న కుటుంబాల వారు పేదలను దత్తత తీసుకోవడం చూశాం కానీ జీతం మీద ఆధారపడి జీవించే చిరు ఉద్యోగులకు అంతస్థాయి ఎక్కడిదని ప్రశ్నించారు. తక్షణం ఈ పథకం నుండి ఉపాధ్యాయ మినహాయింపు ఇవ్వాలని లేని పక్షంలో ఈ పథకాన్ని బహిష్కరించి ఉద్యమ బాట పట్టాల్సి వస్తుందని తెలిపారు. ఇప్పటికే బోధనేతర పనులతో సతమతమవుతున్న ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలని, గత నాలుగు సంవత్సరాలుగా జీతంలో పెరుగుదల లేక, నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్న వేళ ఒకవైపు పిల్లల చదువులు మరోవైపు కుటుంబ భారంతో పతమాతమవుతున్న ఉపాధ్యాయులకు తక్షణం పిఆర్సి కమిటీని నియమించి, 30% మధ్యంతర భృతి, పెండింగ్ డిఏలను ప్రకటించి ఆర్థిక భరోసా కల్పించాలని,పదోన్నతులు, బదిలీలు పొందిన ఉపాధ్యాయులు జీతాలు త్వరగా చెల్లించాలని డిమాండ్ చేశారు.

## మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన ఈడిగి అనిల్ చనిపోవడంతో వారి భార్య పిల్లలను పరామర్శించి మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి





**(నారాయణఖేడ్ మండల ప్రతినిధి జూలై 29 (అఖండ భూమి న్యూస్):** శంకరంపేట్(అ) మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన ఈడిగి అనిల్ చనిపోవడంతో వారి భార్య పిల్లలను పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు మరియుఅదే గ్రామానికి చెందిన మాల దాసరి సత్తెమ్మ గతవారం చనిపోవడంతో వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబానికి వారి అన్న మాల దాసరి రాములు మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన నారాయణఖేడ్ గౌరవ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి గారు... ఆయనతోపాటు మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ రైతుబంధు సురేష్ గౌడ్, మల్కాపురం సీనియర్ నాయకులు బూత్కూరి లింగయ్య సార్, కల్హేర్ మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి, కల్హేర్ మాజీ ఎంపీపీ రామ్ సింగ్, ఎంపీటీసీ దత్తు, సీనియర్ నాయకులు మాణిక్ రెడ్డి, భూత్కూరి సుభాష్, బెజగజం అమర్ తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరి సంగయ్య మరణించడంతో భౌతిక కాయానికి పూలమాలతో నివాళులర్పించి... ప్రగాఢ సానుభూతి తెలిపినార్



**(నారాయణఖేడ్ ప్రతినిధి జూలై 29 (అఖండ భూమి న్యూస్):** శంకరంపేట్(అ)మండలంలోని కొత్తపేట్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కుమ్మరి శంకరయ్య గారి తండ్రి కుమ్మరి సంగయ్య మరణించడంతో భౌతిక కాయానికి పూలమాలతో నివాళులర్పించి... ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన నారాయణఖేడ్ గౌరవ మాజీ శాసనసభ్యులు శ్రీ మహా రెడ్డి భూపాల్ రెడ్డి, వారితో పాటు మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్, మాజీ రైతుబంధు సురేష్ గౌడ్, కల్హేర్ మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి, కల్హేర్ మాజీ ఎంపీపీ రాంసింగ్, మండల సీనియర్ నాయకులు సిద్ధ మాణిక్య రెడ్డి, ఎంపీటీసీ లు దత్తు, యాకుబ్..... పట్లోళ్ల వెంకట్ రెడ్డి, బూత్కూరి సుభాష్, బెజగం అమర్, భూమిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా నియమించిన సబ్ కలెక్టర్ ఉమా హారతి మంగళవారం జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య

### మర్యాదపూర్వకంగా కలిశారు.



**(సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 29 (అఖండ భూమి న్యూస్):** సంగారెడ్డి జిల్లా, నారాయణఖేడ్ డివిజన్‌కు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా నియమించిన సబ్ కలెక్టర్ ఉమా హారతి మంగళవారం జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె కలెక్టర్‌కు మొక్కను బహూకరించి శుభాకాంక్షలు అందుకున్నారు. కలెక్టర్ ప్రావిణ్య ఆమెకు సబ్ కలెక్టర్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శు భాకాంక్షలు తెలిపారు.

## లైసెన్స్ సర్వేయర్ల ప్రాక్టికల్ పరీక్షలు పరిశీలించిన అదనపు కలెక్టర్





**(సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 29 (అఖండ భూమి న్యూస్):** జిల్లాలో లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియామకం కోసం మంగళవారం నిర్వహించిన ప్రాక్టికల్ పరీక్షల కేంద్రంను జిల్లా అదనపు (రెవెన్యూ ) కలెక్టర్ మాధురి పరిశీలించారు. సంగారెడ్డి తార ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియామకం మంగళవారం థియరీ, ప్లాటింగ్, ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలను అదనపు కలెక్టర్ మాధురి ప్రత్యక్షంగా పర్యవేక్షించారు . మొత్తం 160 మంది అభ్యర్థులకు గాను 127 మంది అభ్యర్థులు పరీక్షల హాజరయ్యారు. 33 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. ఈ కార్యక్రమంలోజిల్లా సర్వే ల్యాండ్ రికార్డు సహాయ సంచాలకులు ఐనేష్, జిల్లాలోని నాలుగు డివిజన్ల డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వేయర్లు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం వేగవంతం చెయ్యాలి



**జి మాడుగుల జూలై 29 (అఖండ భూమి న్యూస్):** మండలంలో వ్యవసాయం ప్రకృతి వ్యవసాయం వేగవంతం చెయ్యాలని వ్యవసాయ శాఖ అధికారి వర ప్రసాద్ అన్నారు. మంగళవారం రైతు సాధికార సంస్థ ఆద్వర్యం లో నిర్వహించిన సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు.రైతులు సబ్సిడీ విత్తనాలు, టిల్లర్ వీడర్స్ లను ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు.రైతులు పండించే పంటలకు ఈ క్రాపింగ్ నమోదు చేసుకోవాలని, రసాయన ఎరువులతో వ్యవసాయం చేయరాదని సూచించారు.రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆర్గానిక్ సర్టిఫికెట్ పొందేలా వి ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఐ సీ ఆర్ పీ ఎస్ లు, వి ఎచ్ ఎం. ప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారి, రామలింగం రైతులు పాల్గొన్నారు.

## చట్టాల పై అవగాహన కలిగి ఉండాలి



**జి మాడుగుల, జూలై 29 (అఖండ భూమి న్యూస్):** ప్రతి విద్యార్థి చట్టాల పై అవగాహన కలిగి ఉండాలని అదనపు ఎస్సై కుమార్ బాబు అన్నారు. మంగళవారం గాంధీనగర్ బాలికల పాఠశాలలో ఆయన సందర్శించి విద్యార్థులకు, పోక్సో, బాల్య వివాహ ల వలన కలిగే నష్టాలను వివరించారు. యుక్త వయసులో బాలికలు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు.

## వీరం రెడ్డి మౌనిక గ్రంధపు నలుగు లో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!



**కలిగిరి జూలై 29 (అఖండ భూమి న్యూస్):** కలిగిరి మండలం పాపన ముసలిపాలెం గ్రామంలో వీరం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి దొరసానమ్మ దంపతుల పుత్రిక చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి, మౌనిక గ్రంధపు నలుగు కార్యక్రమంలో ఉదయగిరి శాసనసభ్యులు కాకార్ల సురేష్ పాల్గొని, పెళ్లి కుమార్తె మౌనిక ను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, రావుల కొల్లు సర్పంచ్ పీవీ నాయుడు, కాకి మహేష్, వెంకట సుబ్బయ్య, బంధుమిత్రులు తదితరులు ఉన్నారు.

అఖండ భూమి

బుధవారం 30-07-2025

## పేద కుటుంబానికి సముద్ర ఫ్లెక్స్ అధినేత గణేష్ సమకూర్చిన నిత్యవసర వస్తువులు అందజేసిన భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి



**కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 29 (అఖండ భూమి న్యూస్):** స్థానిక సముద్ర ఫ్లెక్సీ ప్రింటింగ్ కార్యాలయం వద్ద సముద్ర ఫ్లెక్స్ అధినేత గణేష్ ఆర్థిక సాయంతో పేద కుటుంబానికి నిత్యవసర వస్తువులు సమకూర్చగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పాలచర్ల నాగేంద్ర చౌదరి ముఖ్య అతిథిగా హాజరై శ్రీను కుటుంబానికి నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు, మానవసేవే మాధవ సేవగా భావించి అనేక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్న యువ నాయకులు, ఆధ్యాత్మిక సేవకులు పాలచర్ల నాగేంద్ర చౌదరిని స్ఫూర్తిగా తీసుకుని ఈరోజు చిరు ప్రయత్నం గా ఈ పేద కుటుంబానికి అన్ని రకాల నిత్యవసరస్తులు నాగేంద్ర చౌదరి చేతుల మీదుగా అందజేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుంకర సతీష్, సీనియర్ రిపోర్టర్ రాజు, సముద్ర ఫ్లెక్స్ ప్రింటింగ్ స్టాఫ్, గణేష్ ట్రెండ్ సర్కిల్ తదితరులు పాల్గొన్నారు.

## గండేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలను శుభ్రం చేయించండి

టిడిపి నాయకులకు విన్నవించుకున్న డాక్టర్ నరేష్





**జూలై 29 (అఖండ భూమి న్యూస్):** గండేపల్లి గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ, గ్రామ టిడిపి నాయకులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ కు, నాయకులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నరేష్ హాస్పటల్ కు ఓపి బాగా పెరిగిందని హాస్పిటల్ కి జనం బాగా వస్తున్నారని, సరిపడే మందులు ఇంజక్షన్లు వస్తున్నాయని తెలియజేశారు.ప్రహరీ లేకపోవటం వలన రాత్రిపూట అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలాగే తుప్పలు బాగా పెరగడం వల్ల పాములు రావడానికి అవకాశం ఉందని, వర్షం పడినప్పుడు రోడ్డు లేకపోవడం వలన రోగులు లోపలికి రావడానికి నానా అవస్థలు పడుతున్నారని నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. ఫోన్లో ఎండిఓ ని అలాగే ఏపీఓ ని సంప్రదించి తుప్పలు తొలగించడానికి పురమాయించడం జరిగింది. మొదటిగా రాకపోకలకు ఇబ్బంది లేకుండా అవసరమైన గ్రావెల్ ను వెంపాటి సతీష్ పోయిస్తానని హామీ ఇచ్చారు. ప్రహరీ నిర్మించడానికి అవసరమైన నిధులను మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహన రావు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూని అడుగుతానన్నారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ పోతుల బుల్లి దొర, వెంపాటి రాజు, వెంపాటి సతీష్, పైల వెంకన్న, మాచిన బాబురావు, పసుమర్తి సుబ్రహ్మణ్యం,ఏక పరదేశి నాయుడు,పెనుగాడి నాగరాజు కొమ్ముకూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు

## తమ్మడపల్లి గుర్రపుశాలలో పొలం పిలుస్తుంది



**యర్రగొండపాలెం జూలై 29 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలంలోని తమ్మడపల్లి, గుర్రపుశాల గ్రామాలలోని గ్రామ రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆయా గ్రామాల్లో ఉన్న రైతు సోదరులతో కలిసి ప్రస్తుతం సాగు చేస్తున్న పత్తి పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి మండల వ్యవసాయ అధికారి నీరజ మాట్లాడుతూ రైతులు నాటుకునే విత్తనాలు తప్పక విత్తన శుద్ధి చేసుకోవాలని వివరంగా చెప్పి ఒక కేజీ కంది విత్తనాలకు మ్యాన్కోజబ్-2%స్త్ర%తో విత్తన శుద్ధి చేసి చూపించారు మరియు కంది పంటకు కంచ పంటగా జొన్నలు నాటుకోవాలని. పత్తి లో గులాబీ రంగు పురుగులు రాకుండా లింగాకర్షణ బుట్టలు పెట్టి ముందు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం రైతు సేవ కేంద్రం వద్ద గ్రామసభ నిర్వహించటం జరిగినది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి కె. నీరజ కంది విత్తనాల చిరు సంచులు ఉచితంగా పంపిణీ చేశారు మరియు ప్రభుత్వ పథకాలు వివరించారు. క్రాప్ట్ ఇన్సూరెన్స్ 31.07.2025 ఆఖరి తేదీ అని మరొకసారి తెలియపరిచారు సాగుచేసిన ప్రతి పంటను ఈ.పంట నమోదు చేసుకోవాలి అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో డి.ధనేశ్వర్ నాయక్. సిబ్బందులు గిరిబాబు హనుమా నాయక్ ,మరియు గ్రామ రైతులు పాల్గొనారు .


## జొన్నాడలో పలువురు చైర్మన్లకు, డైరెక్టర్లకు అభినందన సత్కారం



**ఆలమూరు, జూలై 29 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని జొన్నాడ ఎస్సీ కాలనీలో పలువురు చైర్మన్లుకు, డైరెక్టర్లకు మంగళవారం స్థానిక ఎఫ్ఎల్ఐఎస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి అభినందించారు. ఇందులో స్థానిక సొసైటీ చైర్మన్ మేడపాటి రామారెడ్డి, శివాలయం ట్రస్ట్ చైర్మన్ దమ్ము సత్యనారాయణ, ఏఎంసీ డైరెక్టర్లు నామాల సూరిబాబు, చింతలపూడి శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్లు రేలంగి కొండయ్య, యాళ్ళ చంద్రశేఖర్ లకు పెద్ద ఎత్తున ఎస్సీ నాయకులు హాజరై పూలమాలలు వేసి దుశ్శాలువాలు కప్పి అభినందించి సన్మానించారు. అలాగే రైతుల అభ్యున్నతికి ఆలయాల పటిష్టతకు ఆయా చైర్మన్లు, డైరెక్టర్లు కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్లు, డైరెక్టర్లు మాట్లాడుతూ ప్రభుత్వం మా మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము కాకుండా చూసుకుంటామని అన్నారు. అలాగే మాకు ఈ పదవులు రావడానికి విశేషమైన కృషి చేసిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జ్ బండారు శ్రీనివాసరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తాడి శ్రీనివాసరెడ్డి(బట్టి శ్రీను), గొడవర్తి దుర్గాప్రసాద్(బాబి), అయినవిల్లి సత్తిబాబు గౌడ్, భావన శ్రీనివాస్, మల్లిడి సూర్యనారాయణ రెడ్డి,ఎఫ్ఎల్ఐఎస్ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు మాటలు అర్ధ రహితం

-రాష్ట్ర శెట్టి బలిజ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు ఎద్దేవా



**రాజమహేంద్రవరం, జూలై 29 (అఖండ భూమి న్యూస్):** మిథున్ రెడ్డి అరెస్టు వ్యవహారంలో మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు చేసిన వ్యాఖ్యలు అర్ధరహితమని రాష్ట్ర శెట్టి బలిజ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు నేడు ఒక ప్రకటనలో ఎద్దేవా చేశారు. మద్యం ముడుపుల కేసులో 3500 కోట్లు దారి మళ్లించి అభియోగాలు ఎదుర్కొంటున్న మిథున్ రెడ్డి ఏమైనా జాతి పితా? అని ప్రశ్నించారు. మద్యం ముడుపుల వ్యవహారంలో ప్రభుత్వం ఎవ్వరినీ వదిలి పెట్టే ప్రసక్తి లేదని, ఇంకా చాలా మంది బయటకు వస్తారని తెలిపారు. డొల్ల కంపెనీలలోకి మద్యం ముడుపులను రూటింగ్ చేశాడన్న దానికి ఆధారాలు ఉన్నాయి కాబట్టే సిట్ ఆయన్ను అరెస్టు చేసిందని వివరించారు. ఆ కేసుతో మిథున్ రెడ్డికి సంబంధంలేదన్న చెల్లు బోయిన వేణు మాటలు పూర్తిగా అర్థరహితమని పేర్కొన్నారు. ఎవరి హయాంలో మద్యం స్కాం జరిగిందో చర్చిద్దాం అంటున్న ఆయనకు సవాల్ చేస్తున్నా... చర్చకు సిద్ధమని ప్రకటించారు. బెల్టు షాపుల సంస్కృతిని, పర్మిట్ రూముల సంస్కృతిని పెంచి పోషించి, శాంతి భద్రతలను తుంగలోకి తొక్కింది జగన్ ప్రభుత్వమే అని సత్తిబాబు గుర్తు చేశారు. ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి, ముడుపులు దండుకోవడమే పనిగా జగన్ వ్యవహరించాడు కాబట్టి మొన్నటి ఎన్నికల్లో ప్రజలు ఆయన్ను 11 సీట్లకు పరిమితం చేశారని ఆయన ఆక్షేపించారు.

# దళితులకు అత్యంత ద్రోహం చేసిన వ్యక్తి జగన్

దళితులు జగన్ ను నమ్మి ఓట్లు వేసి గెలిపిస్తే వారిపైనే దాడులు, హత్యకాండ సాగించిన సీఎం

మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్ష కుమార్ విమర్శ



**రాజమహేంద్రవరం, జూలై 29 (అఖండ భూమి న్యూస్):** దేశ చరిత్రలో దళితులకు అత్యంత ద్రోహం చేసిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని మాజీ ఎంపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు జీవి హర్ష కుమార్ విమర్శించారు. మంగళవారం రాజమండ్రి రాజీవ్ గాంధీ కాలేజీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కి దళితులు ఇప్పటికి గుర్తొచ్చారని, చాలా సంతోషం అన్నారు. దళితులపై దాడులు జరగకుండా దళిత ఫోర్స్ ఏర్పాటు చేస్తామనడం హాస్యాస్పదమని అన్నారు. జగన్ పాలనలో దళితులను కుల వివక్షత తో అణిచివేసారని అన్నారు. డాక్టర్ సుధాకర్ ను మాస్క్ అడిగినందుకు దారుణంగా హింసించి చంపేశారని అన్నారు. మాస్క్ పెట్టుకోలేదని కిరణ్ అనే యువకుడిని లాకప్ డెత్ చేశారని వివరించారు. చీరాలలో పోలీసులు జి.జి.హెచ్ దగ్గర పాస్ లేదని సీఐ యువతిని క్రూరంగా కొట్టారని అన్నారు. అబ్దుల్ సత్తార్ ను హింసించి అతని కుటుంబంతో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకునేలా చేస్తే, చచ్చేవరకు నీ కుటుంబాన్ని వదిలిపెట్టేది లేదు అనే వాడితో నంద్యాలలో ట్రైన్ కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడని ఎంతో మంది యువతులు వేధింపులకు గురైయ్యారని తెలిపారు. అనంతపురంలో స్నేహలత తనకు రక్షణ కల్పించాలని పోలీసులను వేడుకున్నప్పటికీ పోలీసులు రక్షణ కల్పించకపోవడంతో యువతి ఇంటి పై రెండు సార్లు దాడి చేసి ఆ యువతని చంపేశారని పేర్కొన్నారు. ఎంతోమంది దళితులను హత్యలు చేస్తుంటే దానిని మీరు ఖండించారా అని ప్రశ్నించారు. మీరు అధికారంలోకి రాగానే దళితుల అసైన్ భూములను ప్రవీణ్ కుమార్ అనే ఐఏఎస్ ఆఫీసర్ తో సర్వే చేయించి ఎక్కడెక్కడ దళితుల అసేండ్ భూములు ఉన్నాయో గుర్తించి సెంటు, రెండు సెంట్లు, మూడు సెంట్లు ఇందిరమ్మ ఇచ్చిన స్థలాలను మీరు స్వాధీనం చేసుకున్నారని విమర్శించారు. దళితుల గురించి కుల వివక్షత గురించి మాట్లాడే అర్హత జగన్మోహన్ రెడ్డికి లేదని విమర్శించారు. దళితులు అమాయకులని జగన్ ను నమ్ముకుని అధికారం కట్టబెడితే దళితులకు మీరు చేసింది ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో దళితుల అభివృద్ధికి అమలు చేసిన 25 పథకాలను జగన్మోహన్ రెడ్డి రద్దు చేశారని అన్నారు. దళితుల అభివృద్ధి కోసం సబ్ ప్లాన్ నిధులు తీసుకొస్తే ఆ నిధులను దళితులకు ఖర్చు చేయకుండా, సబ్ ప్లాన్ నిధులను జనరల్ బడ్జెట్ లో ఉన్న పథకాలకు ఖర్చు చేశారని విమర్శించారు. అదే సబ్ ప్లాన్ నిధులను ఎస్సీలకు వర్క్ చేసినట్లు చూపించారని తెలిపారు. జగన్ ప్రభుత్వం దళితులకు ఎంత దగా చేసిందంటే జనరల్ బడ్జెట్ లో ఉన్న పథకాలు ఎస్సీలకు ఖర్చు చేసినట్లు నిధులు చూపటం దారుణమని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ నిధులు ఒక్క లోను కూడా ఇవ్వకుండా 5 సంవత్సరాలు కాలం అమలు చేయలేదని అన్నారు. దళితులకు భూమి కొనుగోలు పథకం ఉండేదని దానిని రద్దు చేశారని తెలిపారు. బెస్ట్ ఎడ్యుకేషన్ పథకం ద్వారా ప్రతి జిల్లాలోని 500 మంది నిరుపేదలను దళితులు విద్యార్థులను గుర్తించి ఉన్నత చదువులు చదువుకోవాలని, హాస్టల్ ఫీజు, స్కూల్ ఫీజు ప్రభుత్వమే చెల్లించి విద్యార్థులను చదువుకోవాలని ప్రవేశపెడితే ఆ పథకాన్ని కూడా రద్దు చేశారని అన్నారు. కులాంతర వివాహాలు ప్రోత్సహించాలని కుల నిర్మూలన జరగాలని ఏర్పాటుచేసిన పథకాన్ని అమలు చేయలేదని అన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ఉద్యోగాలలో ప్రాధాన్యత రూ1లక్ష, నుంచి రూ 3 లక్షల వరకు మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి ఇచ్చేవారని అన్నారు. దాన్ని కూడా మీ ప్రభుత్వం రద్దు చేసిందని పేర్కొన్నారు. షెడ్యూల్ కులాల డెవలప్మెంట్ కార్పొరేషన్ ను కూడా నిర్వీర్యం చేశారని అన్నారు. అంబేద్కర్ విదేశీ విద్య ను తొలగించడం బుద్ధి ఉన్నవాళ్లు ఎవరూ చేయరని అన్నారు. అంబేద్కర్ పేరును తొలగించి జగన్ విదేశీ విద్యా పథకం పేరు పెట్టడం దారుణమని అన్నారు. దళితుల గురించి మాట్లాడే అర్హత జగన్ కు ఉందా అని ప్రశ్నించారు. స్టడీ లీవ్ పెట్టుకుంటే ఎలవెన్సులు వచ్చేవన్ని దానిని కూడా తీసివేసారని అన్నారు. అలాగే ఐఏఎస్, ఐపీఎస్ కోచింగ్ సెంటర్లు, దళితులు ఎందుకు చదువుకోవాలని దురుద్దేశంతో తీసివేసారని అన్నారు. ఎస్సీ ఎస్టీ వర్గాలకు చెందిన మెడికల్, ఇంజనీరింగ్, లాయర్ తదితర ఉన్నత చదువులు చదువుకునే విద్యార్థులకు బుక్ బ్యాంకు సదుపాయం ఉండేదని, దళితులు ఎందుకు చదువుకోవాలని ఆ స్కీంను కూడా ఎత్తివేసారని అన్నారు. గ్రామంలో ఎస్సీలు 50% కంటే ఎక్కువ ఉంటే ప్రధానమంత్రి గ్రామ యోజన పథకం ద్వారా ఆదర్శ గ్రామం పేరుతో ఎస్సీలకు పి ఎం జి క్రింద నిధులు మంజూరు చేసే వారిని ఆ పథకాన్ని కూడా జగన్ ప్రభుత్వం ఎత్తివేసింది అని విమర్శించారు. జీవో నెంబర్ 77 కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిందని డిగ్రీ వరకు చదివే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ పథకం అమలు చేసేవారని అయితే జగన్ ప్రభుత్వం ఎస్సీలు డిగ్రీ వరకు ఎందుకు చదువుకోవాలని ఫీజు రీఎంబెర్స్మెంట్ పథకం ను రద్దు చేశారని అన్నారు. ఎస్సీ ఎస్టీ హత్యా నిరోధక చట్టం లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు అనుసరించి ఎస్సీ ఎస్టీలు పెట్టిన కేసులలో వ్యక్తులకు 41 నోటీసులు ఇచ్చి నిందితులను అరెస్టు చేయాలని అయితే ఎస్ఎస్సి కేసులు పెట్టిన ఎంతోమందికి స్టేషన్ బెయిల్ ఇచ్చారని వివరించారు. ఉదాహరణకు శిరోముండనం కేసులో రాజమండ్రిలో ఒక అమ్మాయి కేసు పెడితే వారికి స్టేషన్ బెయిల్ ఇచ్చారని, తొండంగి గ్రామంలో ఘర్షణ జరిగి కాపులు ఒక యువకుడిని హత్య చేస్తే దానిపై కూడా కేసు దాఖలు చేయలేదని అన్నారు. రాయలసీమ, కోనసీమ, పులివెందుల తదితర ప్రాంతాలలో మహిళలను చంపారని అన్నారు. కర్నూలు జిల్లాలో కులాంతర వివాహం చేసుకున్న యువకుడిని మెడ నరికి చంపారని తెలిపారు. చిత్తూరు జిల్లాలో కులాంతర వివాహం చేసుకున్న ఒక అమ్మాయిని భావిలో పడేసి హత్య చేశారని పేర్కొన్నారు. మామిడి తోటలో మామిడికాయలు ఏరుకున్న సింగంపల్లి శ్రీను ను పొలాల్లో హత్య చేసి, పంచాయతీకి తీసుకువచ్చి ఉరి తీసిన హత్య చేశారని తెలిపారు. ఎస్సీ ఎస్టీలు క్రిస్టియన్ల గురించి మాట్లాడే అర్హత జగన్ కు లేదని అన్నారు. ప్రవీణ్ పగడాల హత్య గురించి ఎప్పుడు స్పందించని జగన్మోహన్ రెడ్డి దళితుల గురించి మాట్లాడడం హాస్యాస్పదని అన్నారు. అలాగే ఎస్సీ ఎస్టీలకు ఉద్యోగాలలో ప్రమోషన్లు రిజర్వేషన్లు అమలు చేయలేదని అన్నారు. ఎమ్మెల్సీ అనంత బాబు, అతని డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం అత్యంత దారుణంగా హింసించి హత్య చేసి డెలివరీ చేస్తే కేసు లేకుండా మాఫీ చేసేందుకు ప్రయత్నం చేశారని, తాను మరి కొంతమంది దళిత నాయకులు ఆందోళన చేపట్టిన తర్వాత కేసు నమోదు చేశారని తెలిపారు. రిమాండ్ పూర్తయి జైలు నుండి విడుదలవుతే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తన భుజం మీద ఎత్తుకొని ఊరేగింపుగా తీసుకువెళ్లాడని పేర్కొన్నారు. దళితులకు అత్యంత ద్రోహం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు.

## కోనసీమలో కొబ్బరి ఉత్పత్తి సంస్థలు నెలకొల్పండి



**జూలై 29 (అఖండ భూమి న్యూస్):** నియమం 377 ప్రకారం పార్లమెంట్ లో కోరిన ఎంపీ హరీష్ బాలయోగి డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో జీవనోపాధిగా సాగుతున్న కొబ్బరి పంటల ఉత్పత్తుల ద్వారా రైతులకు మేలు చేసేందుకు జిల్లాలో కొబ్బరి ఉత్పత్తి సంస్థలు నెలకొల్పాలని అమలాపురం పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ బాలయోగి కోరారు.నియమం 377 ప్రకారం పార్లమెంట్ లో సభాపతిని కోరినట్లు ఆయన తెలిపారు.ఆంధ్రప్రదేశ్ లో అనేక జిల్లాల్లో ముఖ్యంగా కోనసీమలో కొబ్బరి సాగు గ్రామీణ ప్రజలకు జీవనోపాధికి వెన్నెముక లాంటిదనారు.ఆంధ్ర రాష్ట్రంలో మొత్తం కొబ్బరి ఉత్పత్తిలో దాదాపు సగం వాటా కోనసీమదేనని చెప్పవచ్చన్నారు.అనేక జిల్లాల్లో గణనీయ స్థాయిలో ఉత్పత్తి ఉన్నప్పటికీ రైతులు తమ ఉత్పత్తులను పూర్తి విలువను పొందడానికి స్థానికంగా అవసరమైన మద్దతు లేదన్నారు.కొబ్బరి అభివృద్ధి బోర్డు ఆధ్వర్యంలో ఏర్పాటైన కొబ్బరి ఉత్పత్తిదారుల సంఘాలు(%జూా%), సమాఖ్యలు(%జూఖీ%), మరియు కంపెనీలు (%జూజ%),సామూహిక మార్కెటింగ్,వ్యయ సామర్థ్యం, ఉత్పత్తి విలువను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలని కోరారు.గత అయిదు సంవత్సరాలలో కేవలం సీపీఎస్ లు మాత్రమే నమోదు చేయబడ్డాయని ప్రస్తుతం వాటిలో ఒక్కటి కూడా పనిచేయడం లేదన్నారు.2019 నుండి ఒక్క సీపీఎఫ్,సీపీసీ కూడా ఏర్పాటు చేయలేదని చెప్పారు.అందుచేత కొబ్బరి రైతులు పూర్తి స్థాయిలో ఆదాయం పొందలేక పోతున్నారని అన్నారు.ఆంధ్రప్రదేశ్ లోని కొబ్బరిచెట్ల పైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న వేల మంది డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొబ్బరి అభివృద్ధి బోర్డు సంస్థలను ఏర్పాటు చేసి విధంగా చర్యలు తీసుకుంటే కొబ్బరి రైతుల ఆదాయం పెంచడంతో పాటుగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు వీలుంటుందని సభాపతిని ఎంపీ హరీష్ బాలయోగి కోరడం జరిగింది.

## మున్సిపల్ కార్మికుల సమ్మె విరమణ



**నెల్లూరు జూలై 29 (అఖండ భూమి న్యూస్):** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో గత 14 రోజులుగా మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మెను పట్టణ పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ హామీ మేరకు విరమించినట్లు కమిషనర్ వై.ఓ నందన్ ప్రకటించారు. కార్పొరేషన్ కార్యాలయంలో రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కమిషనర్ నందన్ ల ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మిక సంఘాల నాయకులతో మంగళవారం చర్చలు జరిపారు. ముఖ్యంగా కార్మికుల డిమాండ్లలో ప్రధాన అంశంగా ఉన్న తొమ్మిదవ డివిజన్లో కాంట్రాక్టు విధానం అమలుపై మంత్రి నారాయణ స్పష్టత ఇవ్వడంతో కార్మికులు సమ్మెను నిరవధికంగా విరమించినట్లు కమిషనర్ వెల్లడించారు. పైలెట్ ప్రాజెక్టు నిర్వహణ కోసం చేపట్టిన కాంట్రాక్టు విధానాన్ని పూర్తిస్థాయిలో రద్దుచేసి నూతన విధి విధానాలపై పునరాలోచించేందుకు త్వరలో మంత్రి నారాయణతో కార్మిక సంఘాల నాయకులు భేటీ కానున్నారని తెలిపారు. రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం, వారి ప్రయోజనాల కోసం కట్టుబడి ఉన్నామని ప్రకటించారు. మున్సిపల్ కార్మికుల ఉద్యోగ విరమణ అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగ అవకాశం కల్పించే అంశాన్ని మంత్రి నారాయణ దృష్టికి తీసుకువెళ్లి, కార్మికుల కుటుంబాలకు ఆర్థిక భద్రతను కలిగిస్తామని ఎమ్మెల్యే ప్రకటించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పారిశుధ్య నిర్వహణ పనుల కోసం కార్మికులంతా వెంటనే తిరిగి విధుల్లో పాల్గొనాలని కమిషనర్, ఎమ్మెల్యేలు కోరారు. ఈ చర్చలలో మున్సిపల్ కార్మిక సంఘాల నాయకులు మూలం రమేష్,మాదాల వెంకటేశ్వర్లు,కత్తి శ్రీనివాసులు,పెంచల నరసయ్య,జి నాగేశ్వరరావు,పి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఆర్థిక 16 వేల కోట్ల ఆర్థిక లోటు ఉన్న అభివృద్ధితో ముందుకు దూసుకుపోతున్న కూటమి



**కావలి జూలై 29 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో 16 వేల కోట్ల రూపాయల ఆర్థిక లోటు ఉన్నప్పటికీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను ముందుకు తీసుకుని వెళుతున్నదని రాష్ట్ర గనులు, భూగర్భ మరియు ఎక్సైజ్ శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మంగళవారం కావలి నియోజకవర్గం లో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. తుమ్మలపెంట పంచాయతీ లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు అందజేశారు. ప్రభుత్వ పథకాలను వివరించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తుమ్మపెంట లోని పట్టపుపాలెం వద్ద 42.6 రూపాయల వ్యయంతో అంతర్గత సిసి రోడ్లకు శంకుస్థాపన, తుమ్మలపెంట పల్లిపాలెం వద్ద 44 లక్షల రూపాయల వ్యయంతో జల జీవన్ మిషన్ కింద త్రాగునీటి వసతికి మరియు 27.4 లక్షల ఎంతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన అదేవిధంగా ఓట్టూరు వద్ద 25 లక్షలు వేయంతో సిసి రోడ్లు నిర్మాణం 55 లక్షలు వ్యయంతో రక్షిత మంచినీటి పథకం శంకుస్థాపనలు శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర మరియు స్థానిక శాసనసభ్యులు దగు మాటి వెంకట కృష్ణారెడ్డి లతో కలిసి చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన పలు హామీలలో 95 శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే పింఛన్లను పెంచి అరియర్స్ తో పాటు కలిపి ఒకేసారి పింఛనుదారులకు చెల్లించడం జరిగిందన్నారు. నేడు రాష్ట్రంలో 64 లక్షల మంది పింఛన్దారులు ఉన్నారన్నారు. నెలకు 4000 రూపాయలు పింఛను ఇచ్చే రాష్ట్రం ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలిపారు. తల్లికి వందనం కింద కుటుంబంలోని చదువుతున్న పిల్లలందరికీ ఇంటర్మీడియట్ వరకు 13 వేల రూపాయలు వంతున చెల్లించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని ఆడబిడ్డలకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రైతులను ఆదుకునే విధంగా అన్నదాత సుఖీభవ కార్యక్రమం కింద సంవత్సరానికి 20,000 వంతున మూడు విడతలుగా చెల్లించడం జరుగుతున్నది అన్నారు. ఇచ్చిన హామీలలో భాగంగా ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మత్స్యకారులను ఆదుకునే విధంగా వేట నిషేధం సమయంలో సంవత్సరానికి 20 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది అని వివరించారు. శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర మాట్లాడుతూ మత్స్యకారుల సమస్యలు తెలిసిన వ్యక్తి మంత్రి కొల్లు రవీంద్రా అని కొనియాడారు. తమ ప్రభుత్వ హయాంలో మోడల్ స్కూల్ ఏర్పాటు చేయడంతో పాటు అత్యధిక నిధులతో సిసి రోడ్లు కూడా ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. అవసరం మేర అంగన్వాడి కేంద్రాలు తీసుకు రావడం జరిగిందన్నారు. గ్రామీణ సమస్యలు తెలుసుకునేందుకే ఈరోజు మంత్రితోపాటు ఇక్కడికి (తుమ్మలపెంట) రావడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రభుత్వం కాపుల అభ్యున్నతికి మత్స్యకారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందన్నారు. స్థానిక కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయా లేదా తెలుసుకొని పథకాలు అందని వారికి అందే విధంగా చేసే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఒట్టూరు అంటే తనకు ప్రత్యేక అభిమానం అని ఆయన అన్నారు. ఈరోజు సీసీ రోడ్డుతో పాటు మంచినీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రానున్న రోజులలో డ్రైనేజీలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా స్మశాన వాటికకు వెళ్లే రోడ్లను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ అలేఖ్య, బీద గిరిధర్, పలగాటి శ్రీనివాసులు రెడ్డి, ఆప్కాబ్ మాజీ చైర్మన్ పాల్ శెట్టి, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు, మత్తు పదార్థాల పై ప్రజలకు పలు అంశాలపై అవగాహన



**యర్రగొండపాలెం జూలై 29 (అఖండ భూమి న్యూస్):** జాతీయ ప్రధాన రహదారి 565లో యర్రగొండపాలెం పట్టణం పరిధిలో వాహనాల రద్దీ భారీగా ఉంటుంది. ఈ మార్గంలో రోజూ వందలాది మంది విద్యార్థులు, ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. ప్రమాదాలను నివారించేందుకు, నేరాలపై అవగాహన పెంచేందుకు, ట్రాఫిక్ భద్రతను పటిష్టం చేయాలనే లక్ష్యంతో స్థానిక ఎస్సై పి. చౌడయ్య మంగళవారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సమాజాన్ని కాపాడాలంటే, ప్రతి ఒక్కరిలో చట్టం పట్ల అవగాహన ఉండాలి.. ఈరోజు యువతను మాయగా ఆకర్షించే మత్తుపదార్థాలు, సోషల్ మీడియా ద్వారానే వ్యాప్తి చెందుతున్న సైబర్ నేరాలు, వాటి వలన తల్లిదండ్రులు, విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్ల ప్రాణాలు కోల్పోతున్న వాస్తవం ప్రతి ఒక్కరూ గుర్తించాలి అని పిలుపునిచ్చారు. మారుతున్న ఈ డిజిటల్ యుగంలో పిల్లలు, సైబర్ మోసాలకు గురికాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి, స్కూటికి, కాలేజీకి వెళ్లే విద్యార్థులు హెల్మెట్ ధరించాలి. నిబధనలు పాటించాలి. మత్తుపదార్థాల వాడకాన్ని సమూలంగా నిర్మూలించేందుకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో విద్యార్థులు, యువత, స్థానిక ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేషనల్ హైవేపై ప్రజల ఆందోళన

**సీతారాంపురం జూలై 29 (అఖండ భూమి న్యూస్):** ఉదయగిరి నియోజకవర్గంలోని సీతారామపురం మండలంలో 167 బిజీ దేవరాజు సురాయపల్లె నేషనల్ హైవేపై ఎనిమిది గ్రామాల ప్రజలు జంక్షన్ ఏర్పాటు చేయాలని ప్రజలు మంగళవారం ధర్నా చేపట్టారు, వారు మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం నుండి ఇప్పటివరకు అనేక ప్రమాదాలు జరిగాయని ఈ ప్రమాదాలకు కారకులైన నేషనల్ హైవే అధికారులు ప్రమాదాలు అరికట్టాల్సింది పోయి ఏమి పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు తెలిపారు, డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో వర్షపు నీరు ఇళ్లలోకి వస్తున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు, హైవేపై విద్యుత్తు లైట్లు కూడా ఏర్పాటు చేయకపోవడం శోచనీయమని అన్నారు, ఈ కూడలి నుంచి సుమారు 8 గ్రామాలకు వెళ్ళుటకు ఇదే జంక్షన్ పాయింట్



అని కానీ కనీసం రోడ్డు విస్తరణ కూడా హైవే కాంట్రాక్టులు సరిగా చేయటం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు, అలాగే ఈ రోడ్డు విస్తరణలో తొలగించాల్సిన ఇల్లులు కూడా హైవే కాంటాక్ట్ లు తొలగించకుండా అలాగే వదిలేసారని స్థానికులు వాపోతున్నారు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకపోవడంతో మేము ధర్నా చేయాల్సి వచ్చిందని వారు ఆగ్రహంతో ఆవేదన వ్యక్తం చేశారు, అలాగే ఊరి పేర్లు తెలిపే బోర్డులు కూడా తప్పుగా ఏర్పాటు చేశారని గ్రామస్తులు తెలిపారు, ఇప్పటికైనా హైవే అథారిటీ అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు, ఈ కార్యక్రమంలో టిడిపి మండల కోఆర్డినేటర్ చింతల శ్రీనివాసులు, నెమలిదిన్నె సర్పంచ్ తోకల రామచంద్ర, మండల యువనేత ముత్తుకూరు సుమన్ బాబు, కూటమి నాయకులు చెన్నకేశవులు, తిరుపాలు మరియు తెలుగుదేశం కార్యకర్తలు, ఆ చుట్టుపక్కల ఎనిమిది గ్రామాల ప్రజలు పాల్గొన్నారు,

## మావోయిస్టుల వారోత్సవాలు

## ప్రజాప్రతినిధులకు ముందస్తు హెచ్చరికలు

కొయ్యూరు ఎస్ ఐ కిషోర్ వర్మ.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా జూలై 29 (అఖండ భూమి న్యూస్):** మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో ఏజెన్సీ లో కట్టుదిట్టమైన గాలింపు చర్యలు చేపడుతూ స్థానిక ప్రజాప్రతినిధులకు ముందస్తు హెచ్చరికలు జారీ చేసినట్లు కొయ్యూరు సబ్ ఇన్స్పెక్టర్ కిషోర్ వర్మ తెలిపారు. వారం రోజుల పాటు మావోల వారోత్సవాల దృష్ట్యా నర్సీపట్నం నుంచి ఏజెన్సీ ప్రాంతాలకు వెళ్లే పాడేరు, నర్సీపట్నం ఆర్టీసి డిపోలకు చెందిన నైట్ హాల్ట్ సర్వీసు బస్సులను కొయ్యూరు వరకు తిప్పి స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద నిలుపుదల చేస్తున్నట్టు ఎస్ ఐ తెలిపారు.ప్రజాప్రతినిధులు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా బయటకు వెళ్లరాదని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించినట్టు ఎస్ ఐ కిషోర్ వర్మ తెలిపారు. అన్నీ ప్రాంతాల్లో పోలీస్ తనిఖీలు చేపడుతున్నట్టు తెలిపారు.

## 42.6 లక్షలు అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం పనులు ప్రారంభించిన కావలి శాసనసభ్యులు



**తుమ్మలపెంట జూలై 29 (అఖండ భూమి న్యూస్):** కావలి మండలం తుమ్మలపెంట పట్టపుపాలెం లో %వీ+చీ=జు+నా% కింద 42.6 లక్షల వ్యయంతో అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణానికి పనులు ప్రారంభిస్తున్న రాష్ట్ర గనులు మరియు భూగర్భ మనరులు మరియు ఎక్సైజ్ శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర, స్థానిక శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి,శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర తదితరులు.. అనంతరం కావలి మండలం తుమ్మలపెంట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర ముఖ్య అతిధిగా హాజరయ్యారు. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్రలతో కలిసి మంత్రి డోర్ టు డోర్ తిరిగారు. ఏడాది పాలనపై ప్రజల అభిప్రాయాలను సేకరించారు.నసుపరిపాలన కరపత్రాలను ప్రజలకు అందజేశారు..

## ప్రజల అందరి అభిమానాలతో భగవంతుణ్ణి ఆశీస్సులతో ముద్రగడ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వస్తారు

మండల కన్వీనర్ రామిశెట్టి నాని





**ప్రత్తిపాడు( జూలై 29 (అఖండ భూమి న్యూస్):** ప్రజలందరి అభిమానాలతో భగవంతుణ్ణి ఆశీస్సులతోమాజీ మంత్రి వైసీపీ పీఏసీ సభ్యులు ముద్రగడ పద్మనాభం సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వస్తారని మండల వైసిపి కన్వీనర్ రామిశెట్టి నాని తెలిపారు. మండలంలో వెంకటనగరం పంచాయతీ శివారు తోటపల్లి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన దార మల్లికార్జున స్వామి కి గిరిజన మహిళలు వైసీపీ నాయకులు కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల కన్వీనర్ రామిశెట్టి నాని మాట్లాడుతూ ప్రతిపాడు నియోజకవర్గంలో కొన్ని దశాబ్దాల కాలం నుండి చేసిన ముద్రగడ పద్మనాభం చేసిన సేవలను గుర్తు చేశారు. నియోజకవర్గానికి నీతి నిజాయితీతో పరిపాలన అందించి అవినీతి లేని పాలన అభివృద్ధి లక్ష్యంగా పనిచేసిన నాయకుడు ముద్రగడ పద్మనాభం అని ముద్రగడ పద్మనాభం ప్రజలందరూ అభిమానాలతో, మల్లికార్జున స్వామి ఆశీస్సులతో సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గొల్లపల్లి దొరబాబు, మాజీ సర్పంచ్ కోరాపు గంగరాజు, యెనుముల దొరబాబు, సింహాద్రి కుమార్, కోరాపు చక్రం, తెడ్ల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు

## మంత్రి కొల్లు రవేంద్ర కు ఘన స్వాగతం పలికిన కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి



**కావలి జూలై 29 (అఖండ భూమి న్యూస్):** కావలి లో పలు అభివృద్ధి కార్యక్రమలు ప్రారంభోత్సవానికి మంగళవారం కావలి వచ్చిన మంత్రి కొల్లు రవీంద్రను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తన నివాసానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నివాసంలో మంత్రిని ఎమ్మెల్యే కృష్ణారెడ్డి, టీడీపీ నాయకులు శాలువాలు కప్పి పుష్పగుచ్చాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మంత్రికి నాయకులను పరిచయం చేశారు.

## గంగమ్మ గుడి వసతి సముదాయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!



**వరికుంటపాడు జూలై 29 (అఖండ భూమి న్యూస్):** వరికుంటపాడు మండలం జడదేవి గ్రామంలో శ్రీశ్రీశ్రీ గంగమ్మ గుడి ప్రాంగణంలోని వసతి సముదాయాన్ని ఉదయగిరి శాసనసభ్యులు కాకార్ల సురేష్ ప్రారంభించారు. మంగళవారం జడ దేవి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, గ్రామ నాయకుల కోరిక మేరకు, గంగమ్మ గుడి వసతి సముదాయాన్ని ప్రారంభించారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. గంగమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ముందుగా గ్రామస్తులు, పురోహితులు ఎమ్మెల్యే ఘన స్వాగతం పలికి శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వరికుంటపాడు మండల నాయకులు గ్రామ నాయకులు భక్త బృందం తదితరులు ఉన్నారు.

## వేల్పనూరు స్వగృహమునందు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి,లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**వేల్పనూరు, శ్రీశైలం జూలై 29 (అఖండ భూమి న్యూస్):** వేల్పనూరు,పేదల ఆరోగ్యానికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా భరోసా కల్పిస్తుందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. నేడు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన 17, లక్షల రూపాయల చెక్కులను నియోజకవర్గానికి చెందిన16,మంది లబ్దిదారులకు వేల్పనూరు స్వగృహం నందు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అందచేశారు.ప్రాణాపాయ స్థితిలో, అనారోగ్య భారిన పడిన నిరుపేదలకు ఈ పథకం వరం లాంటిదని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు.

## రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలి

కరపత్రాలు అందించిన సిపిఐ నాయకులు



**పుల్లలచెరువు జూలై 29 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలి.రాష్ట్ర సిపిఐ మాదసభలను జయప్రదం చేయాలని పుల్లలచెరువు మండలంలో మంగళవారం తెల్ల గట్ల ,ముట్టుకుల , మర్రి వేముల గ్రామాలలో సిపిఐ రాష్ట్ర మహాసభ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి గురునాథ%శీ% మాట్లాడుతూ . శతజయంతి సందర్భంగా జిల్లా కేంద్రమైన ఒంగోలులో రాష్ట్ర మహాసభలు ఆగస్టు 20 నుండి 25 వరకు జరుగు సభలను పాల్గొని జయప్రదం చేయాలని. నిరంతరం ప్రజా ఉద్యమాల్లో పాల్గొని బడుగు బలహీన వర్గాల ప్రజా శ్రేయసు కోసం పోరాడే ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. ఎంతో వైభవంగా జరిగే ఈ రాష్ట్ర మహాసభల్లో కవులు, మేధావులు, విప్లవ కార్లు, జిల్లా.రాష్ట్ర. జాతీయ సిపిఐ ప్రతినిధులు, వంద రకాల కళారూపాలతో జరిగే మహాసభకు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి గుంటూరు శ్రీనివాసరావు చారి, ముటు కుల శాఖ కార్యదర్శి వెంకటేశ్వర్లు, మర్రి వేముల శాఖ కార్యదర్శి కంచర్ల గురవయ్య గౌడ్, ఆయా గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## విజయనంద్ కు తాసిల్దార్ షేక్ సలీమా అభినందనలు



**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ జూలై 29 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల కు విచ్చేసిన ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ విజయనంద్ ను బాపట్ల మండల తాసిల్దార్ షేక్ సలీమా మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు

## తెలుగుదేశం పార్టీ తెలుగు యువత అధ్యక్షులుగా. ముత్యాల బాబి



**జూలై 29 (అఖండ భూమి న్యూస్):** ఈ రోజు అల్లవరం మండలం తెలుగు దేశం పార్టీ తెలుగు యువత అధ్యక్షులుగా నిమితులైన ముత్యాల బాబీ గారిని బోడసకుర్రు వారి స్వగృహం నందు అల్లవరం మండలం సొసైటీ అధ్యక్షులు కంకిపాటి గోపాలకృష్ణ ఏ గోపి గారు శాలువాతో సత్కరించి అభినందించినారు. ఈ కార్యక్రమానికి జనసేన నాయకులు పోలిశెట్టి బాబులు, రొక్కాల నాగేశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్షులు రోళ్ళ శ్రీను, పిల్లా ప్రసాద్, యళ్ళ బిందాస్, జల్లి స్వామి తదితరులు అభినందలు తెలియజేసినారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం



**గొలుగొండ జూలై 29 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా అనకాపల్లి జిల్లా గొలుగొండ మండలం పప్పు శెట్టిపాలెం జంక్షన్ సమీపంలో మలుపు వద్ద జరిగిన బైక్ ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందాడు మండలంలో చోద్యం గ్రామముకు చెందిన పైల ప్రభాకర్ (33) నర్సీపట్నం నుండి సోమవారం రాత్రి సుమారు 9:30 గంటల సమయంలో చోద్యం గ్రామం కు వస్తుండగా మార్గ మధ్యలో పప్పు శెట్టిపాలెం జంక్షన్ సమీపంలో మలుపు వద్ద కుక్క అడ్డంగా రావడంతో ప్రభాకర్ ప్రయాణిస్తున్న బైకు అదుపుతప్పి రోడ్డుపైన పడిపోయాడు దీంతో తల భాగం ముఖం పై తీవ్ర గాయాలు కావడంతో గ్రామస్తుల సహకారంతో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి చికిత్స నిమిత్తం పంపించారు గాయాలు తీవ్రంగా ఉండడంతో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి వారు విశాఖపట్నం కేజీహెచ్ కు సిఫార్సు చేయగా అంబులెన్స్ లో బయలుదేరే సమయంలో నే ప్రభాకర్ మృతి చెందాడు మృతి చెందిన ప్రభాకర్ యువకుడు కావడంతో గ్రామంలో తీవ్ర విషాద చాయలు అలుముకున్నాయి గతంలో ఆయన తండ్రి పైల తాతబ్బాయి సుమారు ఏడు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలోనే మృతి చెందడం ఇప్పుడు ప్రభాకర్ రోడ్డు ప్రమాదంలోనే మృతి చెందడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగింది

## పి కొత్తూరులో ఇంటింటికి సుపరిపాలన "తొలి అడుగు" కార్యక్రమం



**తుగ్గలి జూలై 29 (అఖండ భూమి న్యూస్):** పత్తికొండ టిడిపి నియోజకవర్గ పరిశీలకులు ఆదినారాయణ మంగళవారం పగిడిరాయి కొత్తూరు గ్రామంలో నిర్వహించిన సుపరిపాలన లో "తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా స్థానిక టిడిపి నాయకులు ప్రభాకర్ రెడ్డి, శివ రాముడు, చక్రపాణి, డీలర్ లక్ష్మీకాంత్ రెడ్డి, చంద్రమోహన్ ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. ఒకేసారి రూ 4 వేల రూపాయలు పెన్షన్ అందించిన ఘనుడు రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు కే సాధ్యమని పేర్కొన్నారు. అంతేకాకుండా అనేక సంక్షేమ పథకాలు అందించన ఘనత ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ అప్పా వేణు గోపాల్, టిడిపి నాయకులు తిరుపాల్ నాయుడు, ఈశ్వర్ రెడ్డి, మనోహర్ చౌదరి, పగిడిరాయి కిరణ్, ఎర్ర మీసాల సుంకన్న, డీలర్ సుంకన్న, బీసీ వెంకటస్వామి, మిద్దె వెంకటేష్ యాదవ్, చంద్రశేఖర్ యాదవ్, బర్మా విరేష్, కొమ్ము వెంకటేష్, ఉప్పర్ల పల్లె మనోహర్, వెంకట్రామ చౌదరి, శ్రీనివాస గౌడ్, మై రాముడు, మిద్దె రవికుమార్ యాదవ్, లక్ష్మణ స్వామి యాదవ్, సంఘాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నగరం మండలంలో మట్టి మాఫియా





**నగరం జూలై 29 (అఖండ భూమి న్యూస్):** నగరం మండలంలోని పెద్దమట్లపూడి గ్రామం శివారులో పంట పొలాల్లో పరిమితికి మించి ఎక్కువ లోతులో రాత్రి పగలు అని తేడా లేకుండా అక్రమ ఇసుక మట్టి తీసి టిప్పర్లు ట్రాక్టర్లు ద్వారా విచ్చలవిడిగా అక్రమ రవాణా చేసి లక్షల రూపాయలు దండుకుంటున్నారు. ఈ అక్రమ ఇసుక మాఫియా కు పార్టీ అండదండలు పుష్కలంగానే ఉన్నాయని ముడుపులు బాగానే మొట్ట చెబుతున్నారని పలువురు తీవ్రంగా ఆరోపిస్తున్నారు అధికారులు మామూళ్ల మత్తులో నిద్రపోతున్నారని కొందరు బహిరంగంగానే ప్రశ్నిస్తున్నారు. దొంగలు దొంగలు కలిసి ఊరు పంచుకున్నారు అనే విధంగా తయారయింది. ఈ ఇసుక మాఫియాను సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## ఎన్ శ్రీనివాసరావుకు ఘన సన్మానం



**యర్రగొండపాలెం జూలై 29 (అఖండ భూమి న్యూస్):** ఆర్ అండ్ బి శాఖ మార్కాపురం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సాధారణ బదిలీలో భాగంగా ఎన్ శ్రీనివాసరావు మార్కాపురం డివిజన్ కు ఈఈ వచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం వర్క్ చార్జి ఎస్టాబ్లిష్మెంట్ యూనియన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఆలేటి నాగయ్య,జిల్లా వైస్ ప్రెసిడెంట్ జె.వి0 నరసింహారావు, మార్కాపురం డివిజన్ అధ్యక్షులు మండల వెంకటసుబ్బయ్య, జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్.కె కరీం భాషా, మార్కాపురం డివిజన్ జనరల్ సెక్రెటర చల్లా వెంకట్ రెడ్డి, మార్కాపురం డివిజన్ జనరల్ సెక్రెటరీ సిహెచ్ వీరనాగి రెడ్డి,ఎగ్జిక్యూటివ్ నెంబర్స్ మొదలగువారు ఆయనను మర్యాదపూర్వక కలిశారు. శాలువాతో ఘనంగా సన్మానించారు. శుభాకాంక్షలు తెలిపారు.

## రైతు కు ఆర్థిక సహాయం



**తుగ్గలి జూలై 29 (అఖండ భూమి న్యూస్):** మండలం పరిధిలోని కొత్తపల్లి గుడిసెలు కు చెందిన మోటా సుంకన్న అనే గిరిజన రైతు కు చెన్నంపల్లి గ్రామానికి చెందిన స్వయం రక్షక్ సేన గ్రూప్ సభ్యులు జయచంద్ర గౌడ్, రాజేంద్ర గౌడ్ లు రూ 5 వేలు ఆర్థిక సహాయాన్ని మంగళవారం అందజేశారు. ఈనెల 23వ తేదీన మోటా సుంకన్న అనే గిరిజన రైతు కు చెందిన రూ 80 వేలు విలువచేసే ఎద్దు తన వ్యవసాయ తోటలో విద్యుత్ స్టే వైరు తగలడంతో మృతి చెందిన విషయం తెలిసింది. దీంతో చెన్నంపల్లి గ్రామానికి చెందిన స్వయం రక్షక్ సేన గ్రూప్కు సభ్యులు జయచంద్ర గౌడ్, రాజేంద్ర ప్రసాద్ గౌడ్ లు ఆ రైతుకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతన్న కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోవడానికి తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రంగమ్మ ,మాజీ ఎంపీపీ కొమ్ము వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు ఉరుకుంద గౌడ్, రామాంజిని గౌడ్, శేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న వారిపై పోలీసులు దాడులు. 10760 నగదు స్వాధీనం..

ముగ్గురుని అదుపులోకి తీసుకున్న ప్రత్తిపాడు ఎస్సై లక్ష్మీకాంతం



**ప్రత్తిపాడు జూలై 29 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం పేకాట ఆడుతున్నవారిపై ప్రత్తిపాడు ఎస్సై లక్ష్మీకాంతం, దాడులు నిర్వహించారు. పోలీసులకు రాబడిన ముందస్తు సమాచారం మేరకు ప్రతిపాడు మండలం వొమ్మంగి శివారు పేకాట ఆడుతున్న వారిపై ఎస్సై లక్ష్మి కాంతం తన సిబ్బందితో దాడి చేశారు. ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ 10760 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట గుండాట కోడిపందాలు వంటి,జ్యూదాలకు, అసాంఘిక కార్య కలాపాలకు ఎవరు పాల్పడిన, ఉపేక్షించేది లేదని వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎస్సై లక్ష్మికాంతం తెలిపారు

## శ్రీశైలం రేంజ్ పరిధిలోఅంతర్జాతీయ పులుల దినోత్సవము






**శ్రీశైలం జూలై 29 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం డివిజినల్ అటవీ అధికారి, వన్య ప్రాణి విభాగము ఆత్మకూరు వారి ఉత్తర్వుల మేరకు శ్రీశైలం రెంజి సున్నిపెంట నందు అంతర్జాతీయ పులుల దినోత్సవమ ఘనంగా నిర్వహించడం జరిగింది ఇందులో భాగముగా బి.సి స్కూల్ విద్యార్థులచే బయో పార్క్ మరియు హటకేశ్వరం నందు ప్లాంటేషన్ ప్రోగ్రాము, రేంజ్ ఆఫీసు నుండి సున్ని పెంట బస్టాండ్ వరకు అవగాహన ర్యాలి మరియు ప్లాస్టిక్ క్లీనింగ్ ప్రోగ్రాము సాక్షి గణపతి మరియు శిఖరం నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పి రామకోటి మాట్లాడుతూ బి.సి స్కూల్ విద్యార్థులకు పులుల గురించి అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరు అడవులనుకాపాడటం మన అందరి భాద్యత, అందులోని వన్య ప్రాణులను కాపాడవలనని అవశ్యకత ఎంతైనా వుందని వారికీ తెలియజేయడమైనది. ఇందులో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, శ్రీశైలం పి,రామకోటి, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ బషీర్ అహమ్మద్, బి.సి స్కూల్ ప్రిన్సిపాల్ బి జవహర్ వారి ఉపాధ్యాయులు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్స్ కె. మదన్ కుమార్, కె.జయరాజు, సిహెచ్,. పెద్దయ్య, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పి,సలాం అల్లా, పి,శ్రీరాములు,ఈ డి సి చైర్ పర్సన్స్ ఎన్.నాగేశ్వరరావు, పిమల్లయ్య శ్రీశైలం రేంజ్ సిబ్బంది, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు అని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పి రామకోటి తెలిపారు.

## అంగరంగ వైభవంగా జరిగిన జిల్లా యుపిఎఫ్ మూడవ ఆవిర్భావ దినోత్సవం



**అమలాపురం జూలై 29 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ మూడవ ఆవిర్భావ దినోత్సవం ఉప్పలగుప్తం గ్రామం ఇస్సాకు ఫౌండేషన్ ప్రార్థన శక్తి ఎస్టేట్ పాస్టర్ చిక్కం దానియేలు ఆధ్వర్యంలో, జిల్లా యుపిఎఫ్ సెక్రటరీ పాస్టర్ యెహోషువ అధ్యక్షతన జరిగింది. జిల్లా అధ్యక్షులు రెవ. కార్ల్ డేవిడ్ కొమనాపల్లి మూడు సంవత్సరాలు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేయుటకు దేవుడు ఎంతగానో కృప చూపారని, రెండవసారి ఏకగ్రీవంగా మరల జిల్లా కమిటీని ఎన్నుకున్నందుకు జిల్లా పాస్టర్స్ అందరికీ సెక్రటరీ యెహోషువ ధన్యవాదములు తెలిపారు. మనమంతా ఇలానే ఐక్యతతో కలిగి ఉండాలని, రాబోయే రోజుల్లో మన జిల్లా ఫెలోషిప్ ను మరింతగా బలపరచుకొని రాష్ట్రస్థాయిలోకి తీసుకువెళ్లాలని ఆకాంక్షించారు. వాక్య సందేశం అందించిన రెవ. చిక్కం ఇస్సాకు వాక్యం అందించి సేవకులకు ఎటువంటి కష్టం వచ్చినా జిల్లా ఫెలోషిప్ ద్వార నన్ను సంప్రదించాలని నా వంతుగా మీకు ఎప్పుడు సహకరిస్తానని, మనమంతా దేవునిలో దేవుని సేవలో పనిచేస్తున్న సోదరులమని, సేవ పరిచర్య మీ ప్రాంతాల్లో బహుగా వెదజల్లుతూ దేవుని పనిలో బహుబలంగా వాడబడాలని కోరారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన బిషప్ సామ్యూల్ పిన్ని శుభములు తెలుపుతూ మనమంతా ఒకే సహవాసం కలిగి దేవుని పరిచర్యలో పాలు భాగస్తులు కావాలని తెలియజేశారు. జిల్లా ఉపాధ్యక్షులు విక్టర్ నందా, ఎర్నెస్ తాతపూడి, యు.వి భాస్కరరావు, ట్రెజరర్ ఇమ్మానియేల్, జాయింట్ సెక్రెటరీఅబ్రహం పిన్ని ఫెలోషిప్ రిపోర్ట్ అందజేశారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా క్రిస్టియన్ మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ బ్రదర్ సునీల్ కుమార్ చర్చ్ పర్మిషన్ కొరకు క్రైస్తవ రాయితీలు కొరకు తెలియజేయగా, బీహార్ మిషనరీ సేవలు కొరకు బ్రదర్ సంపత్ గారు వివరించగా స్థానిక దైవజనులు చిక్కం డానియల్ చక్కటి విందు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి 18 మండలాలు కమిటీలు, ఆరు జోన్లు, జిల్లా నాయకులు, విప్పర్తి రాజకుమార్ పోతుల జయరాజు, జాన్ పాల్, సత్య ప్రసాద్, హెూసన్నా, బాలు వెస్లీ, రీఛర్డ్ సామ్యూల్, 300కు పైగా దైవజనులు పాల్గొన్నారు. జిల్లా ప్రెసిడెంట్ కార్ల్ డేవిడ్ కొమానపల్లి క్రిస్మస్ డిసెంబర్ ఒకటో తేదీన అందరూ సిద్ధపడండి అని తెలియజేసి ఆశీర్వాద ప్రార్థనలతో ముగించారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559